JAYABHERIDAILY.COM
జాతీయ తెలుగు దినపత్రిక
# ప్రభాత జయభేరి
ప్రజల పక్షాన అక్షర యజ్ఞం
ఎడిటర్ మోతె రఘు తిరుపతి రెడ్డి
మేడ్చల్ - మల్కాజిగిరి | శుక్రవారం 24-04-2026
Medchal - Malkajgiri | Friday 24-04-2026
Follow: jayabherinews
సంపుటి : 02 | సంచిక : 327
పేజీలు : 8 | వెల : 5
Vol. 02 | Issue 327 | Pages : 8 | ₹: 5

విలేకర్లు కావలెను
మీకు జర్నలిజంలో ఆసక్తి ఉందా?
సమస్యల్ని ప్రశ్నించేందుకు సరైన అస్త్రం కోసం ఎదురు చూస్తున్నారా?
మీకు అవకాశం కల్పించేందుకు మేము సిద్ధంగా ఉన్నాం..!
ప్రభుత్వానికి ప్రజలకి మధ్య వారధిగా ఉంటూ..
డిజిటల్ మీడియా రంగంలో సరికొత్త హంగులతో మీ అరచేతిలో...
"జయభేరి" తెలుగు దినపత్రిక.. నీకో చక్కని వేదికగా నిలుస్తుంది...
9391 544 889
call me
jayabheripaper@gmail.com





2 లో

# ప్రజాక్షేత్రంలోకి కేసీఆర్..?

- 27న సంచలన నిర్ణయం?
- రాష్ట్రవ్యాప్తంగా భారీ బహిరంగ సభలు నిర్వహించాలని గులాబీ పార్టీ ప్లాన్

జయభేరి, హైదరాబాద్:

రాష్ట్ర రాజకీయాల్లో మరో కీలక పరిణామం చోటుచేసుకుంది. ఇంతకాలం బయటకు రాని మాజీ సీఎం, ప్రతిపక్షనేత కేసీఆర్ ఒక్కసారిగా బయటకు వచ్చి అందరినీ షాక్‌కు గురిచేశారు. అంతటితో ఆగకుండా జగిత్యాలలో నిర్వహించిన భారీ బహిరంగ సభకు హాజరై ఏకంగా గంటపాటు ప్రసంగించారు. గతంలో వరంగల్‌లో నిర్వహించిన సభలో కేవలం 10 నుంచి 20నిమిషాలలోపే ఆయన ప్రసంగం సాగింది. కానీ, ఈసారి కేసీఆర్ ముందస్తు ప్రణాళిక ప్రకారమే బహిరంగ సభకు హాజరైనట్టు తెలుస్తున్నది. రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ కొలువుదీరి రెండున్నరేండ్లు పూర్తయింది. ఇంతకాలం కాంగ్రెస్ ప్రభుత్వ పాలనను ఫాంహౌస్ నుంచే గమనిస్తున్న కేసీఆర్.. తాజాగా కాంగ్రెస్ సీనియర్ నేత, మాజీ మంత్రి పార్టీలో చేరిక సందర్భంగా బయటకు రావడంతో పాటే కాంగ్రెస్ పార్టీకి బలమైన సంకేతం పంపారు. వరుస బహిరంగ సభలు. రాష్ట్రవ్యాప్తంగా అన్ని జిల్లాల్లోనూ భారీ బహిరంగ సభలు నిర్వహించాలని గులాబీ పార్టీ ప్లాన్ చేస్తున్నట్లు తెలిసింది. జగిత్యాల సభతో వచ్చిన మైలేజీతో రాష్ట్రవ్యాప్తంగా ప్రజలను కలుసుకునేందుకు ఏర్పాట్లు చేసుకుంటున్నట్టు ప్రచారం జరుగుతోంది.

# ట్రంప్ ఆంక్షలు బేఖాతర్

- హార్ముజ్ జలసంధిపై ఇరాన్ పట్టు
- భారత నౌకతో పాటు మరో రెండు నౌకలు సీజ్



జయభేరి, న్యూఢిల్లీ:

హార్ముజ్ జలసంధిలో నెలకొన్న తాజా పరిణామాలు ప్రపంచ నౌకాయాన రంగంతో పాటు భౌగోళిక రాజకీయాల్లో పెను సంచలనాన్ని సృష్టిస్తున్నాయి. అమెరికా ఇరాన్ మధ్య దౌత్యపరమైన చర్చలు స్తంభించిపోయిన నేపథ్యంలో.. ఇరాన్ తన పంథాను మార్చుకుని కఠినమైన సైనిక చర్యలకు దిగుతున్నట్లు కనిపిస్తోంది. ముఖ్యంగా బుధవారం ఉదయం Strait of Hormuz గుండా ప్రయాణిస్తున్న మూడు వాణిజ్య నౌకలపై ఇరాన్ రెవల్యూషనరీ గార్డ్స్ కార్ప్స్ (IRGC) జరిపిన దాడులు, స్వాధీన ప్రక్రియలు ఈ ప్రాంతంలో యుద్ధ మేఘాలను కమ్ముకునేలా చేశాయి. అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ కాల్పుల విరమణ ఒప్పందాన్ని పొడిగించే సూచనలు చేసిన కొన్ని గంటలకే ఇరాన్ ఈ సాహసోపేతమైన చర్యకు దిగడం గమనార్హం. ఈ దాడుల్లో ప్రధానంగా గుజరాత్‌లోని ముంద్రా పోర్టుకు వస్తున్న లైబీరియా జెండా కలిగిన 'ఎపామినోండస్' అనే కంటైనర్ నౌకను ఇరాన్ దళాలు స్వాధీనం చేసుకోవడం భారతదేశానికి ఆందోళన కలిగించే అంశం. దుబాయ్ నుంచి వస్తున్న ఈ నౌకపై IRGC గన్‌బోట్లు ఎటువంటి హెచ్చరికలు లేకుండా కాల్పులు జరిపాయి, దీనివల్ల నౌక యొక్క బ్రిడ్జి భాగం దెబ్బతిన్నట్లు సమాచారం. దీనితో పాటు పనామాకు చెందిన 'ఎంఎస్‌సీ ఫ్రాన్సెస్కా', గ్రీక్ యాజమాన్యంలోని

...మిగతాది 2 లో



2 లో

# భారీ ప్రక్షాళనకు రేవంత్ ప్లాన్

- అధికార యంత్రాంగంలో మార్పులపై పూర్తి స్థాయిలో ఫోకస్
- జిల్లా కలెక్టర్ల నుంచి మొదలుకుని.. సెక్రటేరియట్‌లో ప్రిన్సిపల్, స్పెషల్ సెక్రటరీల వరకు.. అందరికీ స్థానం చలనం

జయభేరి, హైదరాబాద్, ఏప్రిల్ 23 :

రాష్ట్ర పాలనా యంత్రాంగంలో తన మార్క్‌తో భారీ ప్రక్షాళనకు ప్లాన్ చేస్తున్నారట సీఎం రేవంత్ రెడ్డి. సెక్రటేరియట్ నుంచి జిల్లా కలెక్టరేట్ దాకా ఐఏఎస్ ట్రాన్స్‌ఫర్లలో ఉన్న అన్ని చిక్కులకు చెక్ పెట్టే స్కెచ్ వేస్తున్నారట. అడ్మినిస్ట్రేటివ్ రీషఫ్లింగ్‌కు రెడీ అవుతున్నారట. రేవంత్ సరికొత్త కసరత్తు వెనుక మాస్టర్ ప్లాన్ ఏంటి? అధికార యంత్రాంగంలో మార్పులు, చేర్పులపై పూర్తి స్థాయిలో ఫోకస్ పెట్టారు సీఎం రేవంత్. ఇందులో భాగంగా త్వరలోనే భారీగా ఐఏఎస్ ల బదిలీలు చేయబోతున్నారట. ఈసారి ట్రాన్స్‌ఫర్స్ కసరత్తు..ఇప్పటివరకు ఒక లెక్క..ఇక నుంచి మరో లెక్క అన్నట్లు నడుస్తోందట. రెండున్నరేళ్ల కాలంలో ఐదారుసార్లు ఐఏఎస్‌ల బదిలీలు చేసింది రేవంత్ సర్కార్. ఒక్కోసారి..పదుల సంఖ్యలో టాన్స్‌ఫర్లు చేసిన సందర్భాలున్నాయి. జిల్లా కలెక్టర్ల నుంచి మొదలుకుని.. సెక్రటేరియట్‌లో ప్రిన్సిపల్, స్పెషల్ సెక్రటరీల వరకు.. అందరికీ స్థానం చలనం కల్పించింది. అయితే.. ఈ బదిలీల్లో జరిగిన చిన్న తప్పిదాలు... కింది స్థాయి అధికారుల నుంచి.. పై స్థాయి అధికారుల వరకు.. క్లాషెస్‌కు దారితీసింది. సీనియర్ వర్సెస్ జూనియర్ కోల్డ్ వార్ ఇష్యూ అయింది. గ్రేటరక్ కమిషనర్‌గా ఓ అధికారికి పోస్టింగ్



# మే 4న మీ లెక్కలన్నీ తేలుస్తాం

- బెంగాల్‌లో కమల వికాశమే: మోదీ
- సందేశ్‌ఖాలీని బెంగాల్ తల్లులు మర్చిపోలేరు!
- మత్స్యకారులకు అండగా.. బ్లూ ఎకానమీ లక్ష్యంగా!
- రికార్డు స్థాయిలో పోలింగ్.. భయం వీడిన వేళ!

...మిగతాది 2 లో

# ఏపీలో కొత్త పెన్షన్లకు ముహుర్తం ఖరారు




- కొత్త పెన్షన్లపై అధికారులు వేసిన అంచనా ప్రకారం ఒక్క వింతుతు పెన్షన్ అర్హులే 1.53 లక్షల మంది
- నెలకు ప్రభుత్వంపై 60 కోట్ల భారం పడుతుందని అంచనా

జయభేరి, విజయవాడ, ఏప్రిల్ 23 :

ఏపీలో కూటమి సర్కార్ అధికారంలోకి వచ్చినప్పటి నుంచి గతంలో ఉన్న పెన్షన్లను కొనసాగించడం లేక అనర్హుల ఏరివేత ప్రక్రియ మాత్రమే కొనసాగుతోంది. కొత్త పెన్షన్లు మాత్రం ఇవ్వడం లేదు. దీనిపై ప్రజల నుంచి తీవ్ర వ్యతిరేకత వస్తున్న నేపథ్యంలో కొత్త పెన్షన్ల జారీకి ప్రభుత్వం సిద్ధమైంది. జూన్ నుంచి అర్హులకు కొత్త పెన్షన్లను ఇవ్వాలని ప్రభుత్వం కీలక నిర్ణయం తీసుకుంది. ఇందులో ముందుగా వితంతువులకు ఇవ్వాలని ప్రభుత్వం నిర్ణయించింది. ఇప్పటికే కొత్త పెన్షన్లపై అధికారులు వేసిన అంచనా ప్రకారం ఒక్క వింతుతు పెన్షన్ అర్హులే 1.53 లక్షల మంది ఉన్నారు. వీరందరికీ నాలుగు వేల చొప్పున పెన్షన్ ఇస్తే నెలకు ప్రభుత్వంపై 60 కోట్ల భారం పడుతుందని అంచనా. దీంతో ముందుగా వితంతువులకు ఈ పెన్షన్లు ఇచ్చి, ఆ తర్వాత దశల వారీగా మిగిలిన కేటగిరీల అర్హులకు జారీ చేయాలని ప్రభుత్వం భావిస్తోంది. ఈ మేరకు అధికారులకు త్వరలో ఆదేశాలు జారీ చేయనున్నారు. వితంతువుల తర్వాత దివ్యాంగులకు పెన్షన్లు మంజూరు చేయాలని ప్రభుత్వం నిర్ణయించింది. ఈ మేరకు దరఖాస్తులు ఆహ్వానించగా లక్ష మంది దరఖాస్తు చేసుకున్నట్లు తెలుస్తోంది. ఇప్పటికే ఆరున్నర లక్షల మంది దివ్యాంగులకు ప్రభుత్వం పెన్షన్ ఇస్తోంది. వీరిలో లక్ష మంది వరకూ అనర్హులు ఉన్నారని వైద్యాధికారులు తేల్చారు. వీరిని తొలగించి కొత్తగా అర్హులకు ఇచ్చే విషయాన్ని ప్రభుత్వం పరిశీలిస్తోంది. అలాగే మిగిలిన కేటగిరీల వారికి కూడా పెన్షన్ల మంజూరుకు అధికారులు లెక్కలు సిద్ధం చేస్తున్నారు. కొత్త పెన్షన్ల జారీ ప్రారంభిస్తే 10 లక్షల మంది వరకూ దరఖాస్తు చేసుకునే అవకాశం ఉందని, వీరికి నెలకు 400 కోట్ల చొప్పున ఏడాదికి 4800 కోట్ల భారం భరించేందుకు ప్రభుత్వం సిద్ధం కావాల్సి ఉంటుందని అధికారులు చెప్తున్నారు.




# ఆర్టీసీ సమ్మె తీవ్రరూపం

- డ్రైవర్ ఆత్మహత్యా యత్నం..!!
- ఆర్టీసీ కార్మికుడి ఆత్మహత్యా యత్నం సమ్మె వేళ మరింత ఉద్రిక్త
- తీవ్రంగా గాయపడిన డ్రైవర్ శంకర్ గౌడ్ ను తోటి ఉద్యోగులు ఆస్పత్రి
- ప్రభుత్వంతో తిరిగి చర్చలకు సిద్ధంగా ఉన్నామన్నా ఆర్టీసీ జేఏసీ వైస్ ఛైర్మన్ థామస్ రెడ్డి

జయభేరి, వరంగల్ :

తెలంగాణలో ఆర్టీసీ సమ్మె తీవ్ర రూపం దాల్చుతోంది. రెండో రోజు పలు డిపోల ఎదుట కార్మిక సంఘాలు ధర్నాకు దిగాయి. ప్రతిపక్ష పార్టీలు ఆర్టీసీ సమ్మెకు మద్దతు ప్రకటించాయి. అటు ఆర్టీసీ యాజమాన్యం సమ్మె విరమణ దిశగా ప్రభుత్వానికి కొన్ని ప్రతిపాదనలు చేసింది. ఇటు కేబినెట్ భేటీ జరుగుతోంది. ఆర్టీసీ సమ్మె.. కార్మిక సంఘాల డిమాండ్ల పైన చర్చించి నిర్ణయం తీసుకునే అవకాశం కనిపిస్తోంది. ఇదే సమయంలో ఆర్టీసీ కార్మికుడి ఆత్మహత్యా యత్నం సమ్మె వేళ మరింత ఉద్రిక్తగా మారుతోంది. దీంతో.. ప్రభుత్వ నిర్ణయాల పైన ఉత్కంఠ కొనసాగుతోంది.

ఆర్టీసీ సమ్మెలో భాగంగా కార్మిక సంఘాలు డిపోల వద్ద ధర్నాలు చేపట్టారు. డిమాండ్లు పరిష్కరించే విధంగా ముఖ్యమంత్రి చొరవ చూపాలని, ప్రభుత్వంతో తిరిగి చర్చలకు సిద్ధంగా ఉన్నామని ఆర్టీసీ జేఏసీ వైస్ ఛైర్మన్ థామస్ రెడ్డి తెలిపారు. తమ సమస్యలు పరిష్కారం అయ్యే వరకు సమ్మె కొనసాగుతుందని స్పష్టం చేశారు. రాష్ట్రవ్యాప్తంగా కొనసాగుతున్న ఆర్టీసీ సమ్మెకు సీపీఎం మద్దతు ప్రకటించింది. 32 డిమాండ్ల పరిష్కారం కోసం ప్రభుత్వం వేసిన ఐఏఎస్ అధికారుల కమిటీ 4 వారాల గడువు కోరడం సమ్మెను నీరుగార్చడమేనని సీపీఎం రాష్ట్ర కార్యదర్శి జాన్ వెస్లీ ఆరోపించారు. ఇటు ఉద్యోగులు డిమాండ్ చేస్తున్న

...మిగతాది 2 లో

▶▶ మొదటిపేజీ తరువాయి

## ప్రజాక్షేత్రంలోకి కేసీఆర్..?

ఇంతకాలం ప్రభుత్వానికి సమయం ఇచ్చామని.. ఇక ఊరుకునేది లేదని గులాబీ కేడర్‌ను ప్రభుత్వంపై పోరాటానికి సిద్ధం చేస్తున్నట్లు తెలిసింది. ఈ క్రమంలోనే పార్టీ బలోపేతం, భవిష్యత్ వ్యూహాలపై దృష్టి సారిస్తూ ఈనెల 27న మధ్యాహ్నం తెలంగాణ భవన్‌లో ముఖ్య సమావేశాన్ని కేసీఆర్ ఏర్పాటు చేశారు. అదే రోజున పార్టీ ఆవిర్భావ దినోత్సవం కావడం, రజతోత్సవ వేడుకల ముగింపు కార్యక్రమాన్నీ నిర్వహించనున్నారు. దీనికి పార్టీకి చెందిన ముఖ్య నేతలందరినీ ఆహ్వానించారు. రాష్ట్ర కార్యవర్గ సభ్యులు, జిల్లా అధ్యక్షులు, అనుబంధ సంఘాల అధ్యక్షులతో పాటు ఎంపీలు, ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు తప్పనిసరిగా హాజరుకావాలని పార్టీ వర్గాలు వెల్లడించాయి.
పార్టీని సంస్థాగతంగా బలోపేతం చేసేందుకు గులాబీ బాస్ ఫోకస్ పెట్టారు. దీంతో 27న నిర్వహిస్తున్న భేటీలో పలు కీలక నిర్ణయాలు తీసుకునే అవకాశం ఉన్నది. ముఖ్యంగా పార్టీ సంస్థాగత నిర్మాణం, సభ్యత్వాల పునరుద్ధరణ వంటి అంశాలపై సుదీర్ఘంగా చర్చిస్తారని టాక్. మారుతున్న రాజకీయ పరిణామాల నేపథ్యంలో పార్టీ కేడర్‌ను ఎలా ముందుకు తీసుకెళ్లాలి? సభ్యత్వ నమోదు ప్రక్రియను ఏ విధంగా వేగవంతం చేయాలి? అనే విషయాలపై దిశానిర్దేశం చేయనున్నారు. జిల్లా, మండల స్థాయిలోనూ పార్టీ నిర్మాణాన్ని పునర్వ్యవస్థీకరించడం, నాయకత్వాన్ని చురుకుగా మార్చడం వంటి అంశాలు ఎజెండాలో ఉండనున్నట్టు తెలుస్తున్నది. కొత్త సభ్యులను ఆకర్షించడం, యువతను పార్టీలోకి తీసుకురావడం, గ్రామస్థాయి వరకు పార్టీ విస్తరణ జరగాలనే లక్ష్యంతో ప్రత్యేక కార్యాచరణ ప్రణాళికను రూపొందించే దిశగా కేసీఆర్ దిశానిర్దేశం చేస్తారని తెలుస్తున్నది. వచ్చే ఎన్నికలను దృష్టిలో పెట్టుకుని వ్యూహాత్మకంగా ముందుకు వెళ్లేలా ప్రణాళికలు సిద్ధం చేస్తున్నారని టాక్. అందులో భాగంగానే అన్ని జిల్లాల్లో బహిరంగ సభలు నిర్వహించాలని ప్రణాళికలు చేస్తున్నట్టు తెలిసింది. ఈ సభల ద్వారా పార్టీ శక్తిని ప్రదర్శించడంతో పాటు ప్రజలతో నేరుగా మమేకం కావాలని లక్ష్యంగా పెట్టుకున్నట్టు సమాచారం. ఈ బహిరంగ సభలు పార్టీకి మళ్లీ ఉత్సాహాన్ని నింపే అవకాశమున్నదని నేతలు భావిస్తున్నారు.

## భారీ ప్రక్షాళనకు రేవంత్ ప్లాన్

ఇచ్చిన సర్కార్.. ఆయన కింద జోనల్ కమిషనర్‌గా..ఓ సీనియర్ ఐఏఎస్ ఉన్న విషయాన్ని కూడా గుర్తించలేకపోయిందట. దీంతో నొచ్చుకున్న సదరు సీనియర్ ఐఏఎస్ ఇగో హర్ట్ కావడంతో లాంగ్ లీవ్‌లో వెళ్లిపోవడం అప్పట్లో చర్చనీయాంశమైంది.అధికారుల్లో..తాము వేరయా అన్నట్లు.. ఐఏఎస్ అధికారులు భావిస్తుంటారు.. వ్యవహరిస్తుంటారు కూడా. ఇలా కన్ఫర్డ్ ఐఏఎస్‌లకు..ఐఏఎస్‌ల మధ్య కూడా.. గతంలో డిసిగ్నేషన్ పంచాయితీతో ఇగో క్లాషెస్ వచ్చిన సందర్భాలు ఉన్నాయి. ఈ మధ్య కన్ఫర్డ్ ఐఏఎస్‌లలో ఒకరికి స్పెషల్ సెక్రటరీగా పోస్టింగ్ ఇవ్వగా.. ఆయనకంటే సీనియర్ ఐఏఎస్ సెక్రటరీగా ఉన్న సందర్భం ఎదురైంది. దీంతో సదరు ఐఏఎస్.. వాట్ ఈజ్ దిస్ అంటూ బాగా ఫీల్ కావడంతో.. అప్పటికప్పుడు సెక్రటరీని స్పెషల్ సెక్రటరీగా మార్చారట. ఇక టూరిజం శాఖలో అయితే ఇప్పటివరకు అరడజన్ మంది సెక్రటరీలు రావడం.. పోవడం ఓ తంతుగా మారిపోయిందట. ఇక ఎన్నిసార్లు బదిలీలు జరిగినా.. హెల్త్ సెక్రటరీ సహా మరికొందరికి ఎందుకోగానీ స్థాన చలనం లేదనే టాక్ సెక్రటేరియట్ వర్గాల్లో జోరుగా సాగుతోంది. ఇలా.. ఒక్కోచోట.. ఒక్కో రకంగా.. ఐఏఎస్‌ల ట్రాన్స్‌ఫర్లలో జరుగుతున్న పొరపాట్లను గుర్తించిన సీఎం రేవంత్ రెడ్డి.. వీటన్నింటికి చెక్ పెట్టాలని భావిస్తున్నారట. మరోవైపు తెలంగాణ అధికారులకు కీలక పోస్టింగ్‌లు ఇవ్వడం లేదన్న విమర్శలకు కూడా చెక్ పెట్టాలన్న ఆలోచనలో రేవంత్ అండ్ టీం కసరత్తు చేస్తోందట. మరికొన్ని శాఖల్లో మంత్రులకు, ఐఏఎస్‌ల మధ్య జరుగుతున్న పంచాయతీలకు చెక్ పెట్టేలా షఫ్లింగ్ చేయనున్నారని తెలుస్తోంది.త్వరలో రాష్ట్రంలో ఐఏఎస్ అధికారుల సమూల బదిలీలకు రంగం సిద్ధం చేస్తున్నారన్న టాక్ నడుస్తోంది. కేవలం బదిలీలు అంటే ఒకరిని తీసి మరొకరిని పెట్టడం కాదు..పూర్తిగా ప్రక్షాళన చేయడమే లక్ష్యంగా కసరత్తు జరుగుతోందని అంటున్నారు. ముఖ్యంగా..సీనియర్, జూనియర్ల కోల్డ్ వార్, కన్ఫర్డ్ ఐఏఎస్, ఐఏఎస్‌ల మధ్య ఇగో క్లాషెస్‌కు ఫుల్ స్టాప్ పెట్టేలా ఎక్సర్‌సైజ్ చేస్తోందట సర్కార్. కీలకమైన పోస్టుల కోసం జరుగుతున్న పోటీకి బ్రేక్స్ వేసి..ఎవరికి ఏ బాధ్యత ఇవ్వాలి? ఎవరి సీనియారిటీకి ఎక్కడ పోస్టింగ్ ఇవ్వాలనేది ఒక పద్ధతి ప్రకారం జరగాలని రేవంత్ రెడ్డి క్లియర్ కట్ డైరెక్షన్స్ ఇచ్చారట. దీనిలో భాగంగా.. రేవంత్ మార్క్ అడ్మినిస్ట్రేటివ్ రీషఫ్లింగ్‌తో న్యూటీమ్ రెడీ అవుతుందని టాక్. ఈ సారి జరిగే ఐఏఎస్‌ల బదిలీల్లో.. అధికారుల లాబీయింగ్‌కు చెక్ పెట్టి.. ఫెర్మామెన్స్, లాయల్టీ, ఎఫీషియన్సీకి పెద్దపీట వేయనున్నారట. ఇప్పటివరకు పనితీరు బాగా కనబరిచిన అధికారులకు ప్రమోషన్లు ఇవ్వాలన్నది సీఎం ఆలోచన అంటున్నారు. మొత్తానికి రేవంత్ రెడ్డి తన మార్క్ మార్పులతో పర్ఫెక్ట్ టీమ్‌ను సెట్ చేసుకునే పనిలో బిజీగా ఉన్నారట. తన స్పీడ్‌కు అనుగుణంగా.. క్షేత్రస్థాయిలో పనిచేసే అధికారులను ఎంపిక చేయనున్నారట. రేవంత్ మార్క్ ఐఏఎస్ టీమ్ ఎలా ఉండనుందనేది ఇంట్రెస్టింగ్‌గా మారింది.

## ట్రంప్ ఆంక్షలు బేఖాతర్

'యుఫోరియా' అనే మరో రెండు నౌకలను కూడా ఇరాన్ లక్ష్యంగా చేసుకుంది. వీటిలో ఎపామినోండస్, ఫ్రాన్సెస్కా నౌకలను పూర్తిగా తమ ఆధీనంలోకి తీసుకుని ఇరాన్ తీరానికి మళ్లించినట్లు ప్రభుత్వ టెలివిజన్ అధికారికంగా ధృవీకరించింది. నిబంధనలను ఉల్లంఘించారనే కారణంతోనే ఈ చర్యలు తీసుకున్నట్లు ఇరాన్ వాదిస్తున్నప్పటికీ, వాస్తవానికి ఇది అమెరికా చర్యలకు ప్రతిచర్యగా కనిపిస్తోంది. ఇటీవల గల్ఫ్ ఆఫ్ ఒమన్ వద్ద ఇరాన్‌కు చెందిన రెండు వాణిజ్య నౌకలను అమెరికా దళాలు దిగ్బంధించాయి. ఈ చర్యకు బదులు తీర్చుకోవడంలో భాగంగానే ఇరాన్ ఇప్పుడు అంతర్జాతీయ వాణిజ్య మార్గంలో ఉన్న నౌకలను లక్ష్యంగా చేసుకుంది. ఎపామినోండస్ నౌక భారత్‌కు చెందినది కాకపోయినప్పటికీ, అది భారతీయ తీరానికి వస్తుండటంతో దేశీయ వ్యాపార వర్గాల్లో ఆందోళన మొదలైంది. ఇప్పటికే గత వారం ఒక భారతీయ నౌకపై IRGC దాడి చేసిన నేపథ్యంలో, భారత ప్రభుత్వం తీవ్రంగా స్పందిస్తూ ఇరాన్ రాయబారికి నోటీసులు కూడా జారీ చేసింది. వరుసగా జరుగుతున్న ఈ సంఘటనలు ఇరు దేశాల మధ్య ఉన్న సుహృద్భావ సంబంధాలపై ప్రభావం చూపే అవకాశం ఉంది. మరోవైపు, ఇటువంటి ఉద్రిక్త పరిస్థితుల మధ్య కూడా 'దేశ్ గరిమ' అనే భారతీయ నౌక హోర్ముజ్ జలసంధిని సురక్షితంగా దాటి ముంబై తీరానికి చేరుకోవడం కొంత ఊరటనిచ్చే అంశం. భారీ స్థాయిలో ముడి చమురు, 31 మంది సిబ్బందితో ఉన్న ఈ నౌక, ప్రస్తుత సంక్షోభ సమయంలో ఇరాన్ నుంచి భారత్ చేరుకున్న పదో నౌకగా నిలిచింది. సముద్రగర్భ డేటా కేబుళ్ల రక్షణ గురించి ఇరాన్ మీడియా ఇచ్చిన హెచ్చరికలు ఒక వైపు, వాస్తవ నౌకల స్వాధీనం మరోవైపు చూస్తుంటే హోర్ముజ్ జలసంధి కేవలం ఇంధన సరఫరా మార్గమే కాకుండా, అంతర్జాతీయ దౌత్య ఒత్తిడికి ప్రధాన కేంద్రంగా మారిందని స్పష్టమవుతోంది. అమెరికా-ఇరాన్ మధ్య నెలకొన్న ఈ ప్రచ్ఛన్న యుద్ధం సముద్ర మార్గాల్లో ప్రయాణించే పౌర,వాణిజ్య సిబ్బంది ప్రాణాలను పణంగా పెడుతోంది. ఈ గందరగోళ పరిస్థితి ఇలాగే కొనసాగితే ప్రపంచ సరఫరా గొలుసు, డిజిటల్ కనెక్టివిటీ తీవ్రంగా దెబ్బతినే ప్రమాదం ఉంది. ఈ సంక్షోభం మరింత ముదరకుండా అంతర్జాతీయ సమాజం సత్వరమే స్పందించి శాంతియుత పరిష్కారాన్ని కనుగొనాల్సిన అవసరం ఉంది.

## ఆర్టీసీ సమ్మె తీవ్రరూపం

వేతన సవరణ.. ప్రభుత్వంలో విలీనం గురించి ఆర్టీసీ యాజమాన్యం ప్రభుత్వానికి కీలక ప్రతిపాదనలు చేసింది. వీటి పైన మరి కాసేపట్లో జరిగే కేబినెట్ భేటీలో చర్చించి నిర్ణయం తీసుకోనున్నారు. ప్రభుత్వ నిర్ణయం ఏంటనేది కీలకంగా మారుతోంది. కేబినెట్ నిర్ణయం పై ఆసక్తి కాగా, వరంగల్ జిల్లా నర్సంపేటలో ఆర్టీసీ డ్రైవర్ ఆత్మహత్యాయత్నం చేశాడు. వరంగల్ డిపో ఎదుట పెట్రోల్ పోసుకుని ఆత్మహత్యాయత్నం చేశాడు. తీవ్రంగా గాయపడిన డ్రైవర్ శంకర్ గౌడ్ ను తోటి ఉద్యోగులు ఆస్పత్రికి తరలించారు. ఇక.. తెలంగాణ ఆర్టీసీ కార్మికుల సమ్మెపై బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు రాంచందర్ రావు స్పందించారు. ప్రభుత్వం అసలు సమస్యలు పక్కన పెట్టి కేబినెట్ అంటూ కాలయాపన చేస్తోందని మండిపడ్డారు. పీఆర్సీ మీద అప్పుడు కేసీఆర్ మాట ఇచ్చి తప్పారని గుర్తుచేశారు. ఆర్టీసీ కార్మికులను ప్రభుత్వం చిన్న చూపు చూస్తోందని విమర్శించారు. కార్మికుల పక్షాన ఉంటానని చెప్పి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మాట తప్పారన్నారు. కేసీఆర్, రేవంత్ రెడ్డి ఇద్దరూ ఇద్దరే అంటూ వ్యాఖ్యానించారు.

# రాజకీయ ప్రత్యర్థులుగా ఆడపడుచులు



సాధారణంగా రాజకీయ పార్టీలు వేర్వేరు మార్గాల్లో వెళ్తుంటాయి. సిద్ధాంతాలతో పాటు భావజాలం వేరువేరుగా ఉంటుంది. అంతిమంగా ప్రజలకు మేలు చేయడమే కానీ.. వెళ్లే మార్గాలు వేర్వేరుగా ఉంటాయి. కానీ రెండు తెలుగు రాష్ట్రాల్లో ప్రధాన విపక్షాలుగా ఉన్న వైయస్సార్ కాంగ్రెస్, భారత రాష్ట్ర సమితి పార్టీలు ఒకే సారూప్యతతో ముందుకు వెళ్లడం విశేషం. చాలా అంశాల్లో ఆ రెండు పార్టీలు ఒకే విధానంతో ముందుకు వెళ్తున్నట్లు స్పష్టంగా తెలుస్తోంది. ఒకే రకమైన వ్యవహార శైలి.. ఒకే రకమైన భావజాలం రెండు పార్టీల్లోనూ స్పష్టంగా కనిపిస్తోంది.అలా జరుగుతుందా కేసీఆర్, జగన్ నేతలూ మూడో ఫ్రంట్ కడతారా. దేశ రాజకీయాల్లో కీలకమైన మలుపు తిప్పుతారా ఇవన్నీ ప్రశ్నలే. ఇంకా చెప్పాలీ అంటే ఊహాగానాలే కూడా. ఎందుకంటే ఈ ఇద్దరూ రాజకీయంగా మంచి స్నేహితులు అని ప్రచారంలో ఉన్నా ప్రస్తుతం ఇద్దరి రాజకీయాలూ కొంత ప్రతికూల వాతావరణంలో సాగుతున్నాయి. ఇద్దరూ మాజీ సీఎంలు అయ్యారు. ఇద్దరూ విపక్షంలోకి వచ్చేసారు. రెండు చోట్లా బలమైన ముఖ్యమంత్రులతో పోరాటం చేయాల్సి వస్తోంది. దానికి తోడు ఇద్దరి రాజకీయ ప్రత్యర్థులు వేరుగా ఉన్నారు. ఏపీలో టీడీపీతో జగన్ ఫైట్ చేస్తున్నారు. అవతల కాంగ్రెస్ తో కేసీఆర్ రాజకీయ యుద్ధం చేస్తున్నారు. అంతే కాదు జగన్ బీజేపీ పట్ల సాఫ్ట్ కార్నర్ తో ఉంటున్నారు. కేసీఆర్ కి తెలంగాణాలో బీజేపీ కూడా ఒక రాజకీయ ప్రత్యర్థి గానే ఉంది అన్నది రాజకీయ విశ్లేషకులు గుర్తు చేస్తున్నారు ఇదిలా ఉంటే కేంద్రంలోని బీజేపీ నాయకత్వంలో నడిచే ఎన్డీయే ప్రభుత్వం ఏ బిల్లు ప్రవేశపెట్టినా జగన్ పార్టీ వైసీపీ మద్దతు ఇస్తోంది. తాజాగా డీలిమిటేషన్ విషయంలో దక్షిణాది అంతా కూడా తమకు తీవ్ర నష్టం వాటిల్లుతోందని గగ్గోలు పెడుతున్న వేళ జగన్ మద్దతు ఇచ్చారు. అక్కడితో ఆగకుండా ఆయన జాతీయ స్థాయిలో విపక్షాల తీరుని గట్టిగా విమర్శించారు. బీజేపీకి మద్దతుగా మాట్లాడారు. ఇదే మరింతగా న్యూట్రల్ రాజకీయ వర్గాలకు సైతం ఆగ్రహం కలిగేలా చేసింది అని అంటున్నారు. జగన్ బీజేపీకి సరెండర్ అయిపోయారు అంటూ కాంగ్రెస్ సహా ఇతర పార్టీల నుంచి విమర్శలు వచ్చిపడ్డాయి. ఈ నేపథ్యంలో వైఎస్సార్ కి అత్యంత సన్నిహితుడు జగన్ వైసీపీని పెట్టిన తొలి నాళ్ళలో ఆయనతో కలిసి పనిచేసిన మాజీ ఎమ్మెల్యే సీనియర్ నాయకుడు గోనే ప్రకాశరావు అయితే జగన్ తీరుని పూర్తిగా తప్పుపట్టారు. జగన్ ఉంటే ఎన్డీయేలో ఉండాలి లేకపోతే ఇండియా కూటమిలో ఉండాలి. అటూ ఇటూ కాకుండా ఏమిటీ రాజకీయ వైఖరి అంటూ గోనె దుయ్యబెట్టారు. కాంగ్రెస్ కి మద్దతు ఇవ్వడం ఇష్టం లేకపోతే కేసీఆర్ తో కలిసి జగన్ మూడో ఫ్రంట్ ఏర్పాటు చేసుకోవచ్చు కదా అని కీలక సలహా కూడా ఇచ్చారు. మీ ఇద్దరూ మిత్రులే కదా అని కూడా అన్నారు. ఈ విధంగా బయట ఉంటూ ఎన్డీయేకు మద్దతు ఇవ్వడమేంటని ఎకసెక్కమాడారు. స్టూడెంట్స్‌పై వేధింపుల ఆరోపణలు నిజమేగోనె ప్రకాశరావు ఇచ్చిన సలహా బాగానే ఉన్నా అది కుదిరే పనేనా అని అంటున్నారు. కేసీఆర్ సీఎం గా ఉన్నపుడు బీఆర్ఎస్ పేరుతో ప్రయోగాలు చేసిందే మూడో ఫ్రంట్ కోసం. కానీ అసలుకే ఎసరు వచ్చింది.. తెలంగాణ మాజీ సీఎం కేసీఆర్ ఎప్పుడు ఫామ్ హౌస్ కే పరిమితం అవుతున్నారు. ఆయన ప్రజల్లోకి వచ్చింది చాలా తక్కువ. అలాగని అసెంబ్లీకి వెళ్ళరు. టైగర్ కు టైం వచ్చింది అంటూ పార్టీ శ్రేణులు గర్వంగా చెబుతుంటాయి. కానీ ఆయన ప్రజల్లోకి వచ్చింది లేదు. ఏపీలో జగన్మోహన్ రెడ్డి తీరు సైతం అలానే ఉంటుంది. ఆయన ప్యాలెస్ ల చుట్టూ తిరుగుతుంటారు. వారంలో నాలుగు రోజులపాటు బెంగళూరు ఎలాహంక ప్యాలెస్ లో ఉంటారు. మూడు రోజులు తాడేపల్లి ప్యాలెస్ లో గడుపుతారు. ఇప్పుడు హైదరాబాద్ ప్యాలెస్ కి వెళ్తానంటున్నారు. ఈయన సైతం అసెంబ్లీకి హాజరు కావడం లేదు. ప్రజల మధ్యకు వచ్చే సాహసం చేయడం లేదు. అయినా సరే వచ్చే ఎన్నికల్లో తమదే అధికారం అని ఈ ఇద్దరు నేతలు చెబుతున్నారు.ఎన్డీఏ ప్రభుత్వం విషయంలో సైతం వీరు సానుకూలంగానే ఉంటున్నారు. 2023 అసెంబ్లీ ఎన్నికలకు ముందు అయితే కెసిఆర్ ప్రధాని నరేంద్ర మోడీని టార్గెట్ చేసుకుంటూ మాట్లాడేవారు. వ్యక్తిగత విమర్శలు చేసిన సందర్భాలు కూడా ఉన్నాయి. కానీ కేంద్రానికి చిన్న విమర్శ కూడా చేయడం లేదు. జగన్మోహన్ రెడ్డి తీరు గురించి చెప్పనవసరం లేదు. విమర్శలు చేయలేదు సరి కదా.. తిరిగి వ్యతిరేక కూటమికి మద్దతు తెలుపుతున్నారు. అప్పట్లో ప్రత్యేక హోదా విషయంలో చిన్నపాటి విమర్శలు కూడా చేసేవారు. ఇప్పుడు ఆ పరిస్థితి కూడా లేదు. రెండు పార్టీలకు ఆడపడుచుల బెడద తప్పడం లేదు. ఏపీలో సోదరుడు జగన్మోహన్ రెడ్డిని విభేదిస్తున్నారు షర్మిల. రాజకీయ ప్రత్యర్థులుగా మారిపోయారు. తెలంగాణలో సోదరుడు కేటీఆర్ తో పాటు తండ్రిని వ్యతిరేకిస్తున్నారు కవిత. ఘాటైన విమర్శలు చేస్తూ సొంత పార్టీ ఏర్పాటుకు సన్నాహాలు చేసుకుంటున్నారు కవిత. అయితే ఈ ఇద్దరు ఆడబిడ్డలకు సోదరుల కాలకేయ సోషల్ మీడియా సైన్యం చుక్కలు చూపిస్తోంది. మరోవైపు ఏపీలో జగన్మోహన్ రెడ్డి, తెలంగాణలో కేటీఆర్ పాదయాత్రలకు సిద్ధపడుతున్నారు. వారికి పోటీగా చెల్లెలు సైతం పాదయాత్ర దిశగా ఆలోచనలు చేస్తున్నారట. మరోవైపు జగన్మోహన్ రెడ్డి బయటకు వస్తే ఎలివేషన్లు మామూలుగా ఉండవు. చిన్నపిల్లల సీన్ క్రియేట్ చేస్తారు. జగన్ మామయ్య అంటూ గుక్క తిప్పి ఏడుస్తారు. అయితే ఈ ఎలివేషన్లు వెనుక ఐప్యాక్ హస్తం ఉంటుంది. అటువంటిదే ఇటీవల తెలంగాణలో కెసిఆర్ కూడా చేసి చూపించారు. జగిత్యాల సభకు వెళ్తున్న క్రమంలో ఓ తండ్రి చెంతనే ఉన్న పిల్లకు ఫ్లయింగ్ కిస్ ఇచ్చి ఆశ్చర్యపరిచారు. అదంతా ఎలివేషన్లలో భాగమేనని తెలుస్తోంది. ఇలా ఆ రెండు పార్టీల భావసారుప్యత ప్రతి దాంట్లోనూ కనిపిస్తోంది.ఇపుడు తెలంగాణాలో అధికారం దక్కించుకోవడమే కేసీఆర్ ప్రధాన లక్ష్యం. జగన్ విషయం చూస్తే ఆయన ఏపీ గడప దాటి బయట రాజకీయాలు చేసేందుకు అసలు ఇష్టపడరు. కేవలం ఆంధ్రాకే పరిమితం అవుతూ వస్తున్నారు. పైగా బీజేపీ పట్ల సానుకూలంగా ఉంటూ వస్తున్నారు. దానికి కారణం ఎవరికీ తెలియదు కానీ కాంగ్రెస్ వ్యతిరేకత అని అంటున్నారు. ఇక 2029 లో దేశంలో రెండే కూటములు పోటీ పడే సీన్ ఉంది. అవి ఎన్డీయే ఇండియా కూటములు. జగన్ కి ఇండియా కూటమి బహు దూరం. అందులో కాంగ్రెస్ ఉంది కాబట్టి చేరే ప్రసక్తి లేదు. అలాగని ఎన్డీయేలో చేరాలీ అంటే అందులో ఇప్పటికే చంద్రబాబు పవన్ ఉన్నారు. పైగా తనకు ఉన్న మైనారిటీ ఓట్లు పోతాయని జగన్ బాహాటంగా పొత్తు పెట్టుకోరు. అలాగని బీజేపీకి కాంగ్రెస్ కి సమ దూరం పాటించేది కూడా లేదని అంటున్నారు. మొత్తం మీద జాతీయ స్థాయిలో వైసీపీది ఒక నిలకడ లేని రాజకీయం అని ప్రత్యర్థులు విమర్శిస్తున్నా వైసీపీ అధినాయకత్వం మాత్రం తన రూటే సెపరేట్ అంటోంది. సో మూడో ఫ్రంట్ ముచ్చట అయితే జగన్ కేసీఆర్ లు చేసేది ఉండదనే అంటున్నారు. ఒకవేళ బీజేపీ ఓటమి చెంది కేంద్ర రాజకీయాల్లో మూడవ కూటమిగా ఎవరైనా ముందుకు వస్తే అందులో వైసీపీ కీలకంగా వ్యవహరించవచ్చు అని అంటున్నారు. అలాంటి కూటమికి కేసీఆర్ మద్దతు కూడా ఉండే చాన్స్ ఉందని అంటున్నారు.

## మే 4న మీ లెక్కలన్నీ తేలుస్తాం



- బెంగాల్‌లో కమల వికాశమే: మోదీ
- సందేశ్‌ఖాలీని బెంగాల్ తల్లులు మర్చిపోలేరు!
- మత్స్యకారులకు అండగా.. బ్లూ ఎకానమీ లక్ష్యంగా!
- రికార్డు స్థాయిలో పోలింగ్.. భయం వీడిన వేళ!

జయభేరి, న్యూఢిల్లీ:

పశ్చిమ బెంగాల్ అసెంబ్లీ ఎన్నికల పోలింగ్ ప్రక్రియ సాగుతుండగానే ప్రధాని నరేంద్ర మోదీ మథురాపూర్ వేదికగా టీఎంసీ సర్కార్‌పై విరుచుకుపడ్డారు. బెంగాల్‌లో సాగుతున్న అటవీ పాలనకు, అరాచక సిండికేట్‌కు ముగింపు తేదీ ఖరారైందని, మే 4వ తేదీతో మమత సర్కార్ శకం ముగియబోతోందని ధీమా వ్యక్తం చేశారు. మార్పు సునామీ బెంగాల్ గడ్డను తాకిందని, మొదటి దశ పోలింగ్‌లో మహిళలు, యువత చూపిస్తున్న ఉత్సాహమే దీనికి నిదర్శనమని ప్రధాని పేర్కొన్నారు. టీఎంసీ పాలనలో జరిగిన అన్యాయాలు, దోపిడీలపై ప్రధాని ఘాటుగా స్పందించారు. "గడిచిన 15 ఏళ్లలో టీఎంసీ సిండికేట్ చేసిన ప్రతి తప్పుకు మే 4 తర్వాత జవాబుదారీతనం ఉంటుంది. అరాచకాలు చేసిన ప్రతి గూండాకు శిక్ష తప్పదు. బెంగాల్‌లో లంచం లేనిదే ఏ పనీ జరగని పరిస్థితిని మేం మారుస్తాం" అని హెచ్చరించారు. సరిగ్గా పది రోజుల్లో ఓట్ల లెక్కింపు పూర్తయ్యాక, బెంగాల్ అంతటా కమలం వికసించడం ఖాయమని మోదీ జోస్యం చెప్పారు.

**సందేశ్‌ఖాలీని బెంగాల్ తల్లులు మర్చిపోలేరు!**
టీఎంసీ ప్రభుత్వం మహిళా వ్యతిరేక ధోరణిని అవలంబిస్తోందని మోదీ ఆరోపించారు. ఆర్.జి. కార్ ఆస్పత్రి ఘటన, సందేశ్‌ఖాలీ దురాగతాలను ప్రస్తావిస్తూ.. మహిళలపై అత్యాచారాలు చేసిన గూండాలకు టీఎంసీ రక్షణ కల్పిస్తోందని విమర్శించారు. పార్లమెంటులో మహిళా రిజర్వేషన్ బిల్లును టీఎంసీ వ్యతిరేకించిన విషయాన్ని గుర్తు చేస్తూ, బెంగాల్ ఆడబిడ్డల హక్కులను కాలరాస్తున్న పార్టీకి ఓటుతోనే బుద్ధి చెప్పాలని పిలుపునిచ్చారు.

**మత్స్యకారులకు అండగా.. బ్లూ ఎకానమీ లక్ష్యంగా!**
బెంగాల్ ఆర్థిక ముఖచిత్రాన్ని మార్చేందుకు 'బ్లూ ఎకానమీ'ని ప్రోత్సహిస్తామని మోదీ హామీ ఇచ్చారు. "ఇక్కడి మత్స్యకారులు కేవలం స్థానిక మార్కెట్లకే పరిమితం కాకూడదు. వారి ఉత్పత్తులను ప్రపంచ స్థాయికి తీసుకెళ్లేలా బీజేపీ ప్రభుత్వం కృషి చేస్తుంది. కిసాన్ క్రెడిట్ కార్డుల ద్వారా వారికి ఆర్థిక వెన్నుదన్నుగా నిలుస్తాం. బెంగాల్‌ను దేశంలోనే అతిపెద్ద చేపల ఎగుమతి కేంద్రంగా మారుస్తాం" అని ప్రకటించారు. మథురాపూర్‌లోని భంగా మేళా కళాకారులకు డిజిటల్ నైపుణ్యాలు అందించి, దాన్ని ఒక అంతర్జాతీయ మార్కెట్‌గా తీర్చిదిద్దుతామన్నారు.

**రికార్డు స్థాయిలో పోలింగ్.. భయం వీడిన వేళ!**
మొదటి విడత పోలింగ్‌లో మధ్యాహ్నం 3:30 గంటలకే 77 శాతానికి పైగా ఓటింగ్ నమోదు కావడంపై ప్రధాని హర్షం వ్యక్తం చేశారు. భారీ పోలింగ్ శాతం అంటే ప్రజల్లో భయం పోయిందని, మార్పుపై విశ్వాసం పెరిగిందని మోదీ విశ్లేషించారు. అసంవేదనారహిత ప్రభుత్వాన్ని కూకటివేళ్లతో పెకిలించి వేయాలని, ముఖ్యంగా మొదటిసారి ఓటు వేసే యువత బీజేపీకి అండగా నిలవాలని ఆయన కోరారు.



## మరో రంగారెడ్డి జిల్లాగా అనకాపల్లి

- సీఎం చంద్రబాబు నాయుడు

జయభేరి, అనకాపల్లి :

రాంబిల్లిలో 6.5 గిగావాట్ల రెన్యూ సోలార్ ఇన్గాట్ వేఫర్ ప్లాంట్కు ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు చేసారు. తరువాత ముఖ్యమంత్రి మాట్లాడుతూ అనకాపల్లి జిల్లా భారీ పెట్టుబడులతో అభివృద్ధిని ఆకర్షిస్తోంది. పెట్టుబడుల్లో ఈ జిల్లా భారత్లోనే అగ్రస్థానానికి చేరుతుంది. ఇటీవలే ఆర్సెలార్ మిట్టల్ నిప్పాన్ ఇండియా స్టీల్ ప్లాంట్ ఏర్పాటుకు శంకుస్థాపన జరిగింది. రూ.5,400 కోట్ల పెట్టుబడులతో రెన్యూ ఎనర్జీ సంస్థ 6.5 గిగావాట్ల ఇన్ గాట్ సోలార్ వేఫర్ ప్లాంట్ ఏర్పాటు చేస్తోంది. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్లో రంగారెడ్డి వెనుకబడిన ప్రాంతం. కానీ ఇప్పుడు ఆ జిల్లానే సంపద కలిగిన ప్రాంతం. విశాఖ సమీపంలోని అనకాపల్లి మరో రంగారెడ్డి జిల్లాగా తయారవుతుందని అన్నారు. కేంద్ర మాజీమంత్రి యశ్వంత్ సిన్హా కుమారుడు ఈ సోలార్ వేఫర్ ప్లాంట్ను ఏర్పాటు చేస్తున్నారు. వేగంగా అభివృద్ధి చెందుతున్న రంగంలో పెట్టుబడులు పెట్టి దాని కోసం ఆయన ఏపీని ఎంచుకున్నారు. అభివృద్ధి సూచికల్లో విద్యుత్ వినియోగం కూడా ఓ భాగం. ఎంత విద్యుత్ వినియోగిస్తే అంత అభివృద్ధి సాధించినట్టే. అందుకే రాష్ట్రంలో విద్యుత్ ఉత్పత్తి ప్లాంట్లను పెద్ద ఎత్తున ఏర్పాటు చేసేలా పెట్టుబడులు ఆకర్షిస్తున్నాం. గత పాలకులు విధ్వంసం చేసిన ఆంధ్రప్రదేశ్ను పునర్నిర్మాణం చేయాలన్న లక్ష్యంతోనే కూటమి ప్రజా ప్రభుత్వం సుపరిపాలన అందిస్తోంది. సీఐఐ భాగస్వామ్య సదస్సులో రెన్యూ ఎనర్జీ వేల కోట్ల పెట్టుబడులు పెట్టేందుకు ముందుకు వచ్చింది. అనంతపురం, కర్నూలు జిల్లాల్లో ఇప్పటికే సౌర, పవన విద్యుత్ ఉత్పత్తి జరుగుతోంది. రాంబిల్లిలో సౌర ఫలకాలు తయారవుతాయి. విద్యుత్ సంస్కరణల్ని ప్రారంభించింది మేమే. ఆ ఫలితాలు అందరికీ అందుతున్నాయి. విద్యుత్ ఛార్జీలు పెంచబోమని ఎన్నికల్లో ఇచ్చిన హామీ మేరకే నిలబెట్టుకుంటున్నామని అన్నారు. 201924లో పీపీఏలు రద్దు చేసి, నిర్వహణా లోపంతో అధిక ధరకు విద్యుత్ కొనుగోలు చేసి విద్యుత్ వ్యవస్థ ధ్వంసం అయ్యింది. పీపీఏల రద్దు కారణంగా విద్యుత్ వాడుకోకుండానే రూ.9 వేల కోట్ల ప్రజాధనం కట్టాల్సి వచ్చింది. ప్రజలపై వేల కోట్ల రూపాయల భారాన్ని గత పాలకులు వేసి ట్రూ అప్ ఛార్జీలు వసూలు చేశారు. ఏపీలో 160 గిగావాట్ల గ్రీన్ ఎనర్జీ ఉత్పత్తి చేయాలని లక్ష్యంగా పెట్టుకున్నాం. 5.95 లక్షల కోట్లు ఈ రంగంలో పెట్టుబడులు వచ్చాయి. 90 గిగావాట్ల మేర ప్రతిపాదనలు, ఎంఓయూలు సిద్ధమై పోయాయి. ఎన్టీపీసీ గ్రీన్ ఎనర్జీ రూ.1.85 లక్షల కోట్ల పెట్టుబడులతో ముందుకు వస్తోంది. గ్రీన్ ఈవీ వాహనాలు తీసుకువచ్చేలా చర్యలు చేపట్టాం. ఆర్టీసీ కూడా 1,050 బస్సులు తీసుకువస్తోంది. రాష్ట్రంలో 5 వేల ఛార్జింగ్ స్టేషన్లను రాష్ట్రవ్యాప్తంగా ఏర్పాటు చేయబోతున్నామనపి అన్నారు.

# కాంగ్రెస్ అసమర్థతతో మళ్లీ తాగునీటికి కటకట

- ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి

**జయభేరి, కాప్రా :**



డా. ఏఎస్ రావు నగర్ లోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో విలేకరుల సమావేశం ఏర్పాటు చేయడం జరిగింది. జస్టిస్ పీసీ ఘోష్ కమిషన్ ఇచ్చిన నివేదిక ఇకపై చెల్లుబాటు కాదని, దానిపై ఎలాంటి తదుపరి చర్యలు తీసుకోవడానికి వీల్లేదన్న హైకోర్టు తీర్పును స్వాగతిస్తున్నాం. నిజం నిలకడ మీద తేలుతుందనే నానుడిని తన తీర్పుతో హైకోర్టు మరోసారి నిరూపించింది. కాళేశ్వరం ప్రాజెక్టుపై కాంగ్రెస్ చేసిన ఘోరాతి ఘోరమైన గోబెల్స్ ప్రచారం, హైకోర్టు తీర్పుతో పటాపంచలైంది. ఈ తీర్పునిచ్చిన హైకోర్టుకు ధన్యవాదాలు. కేసీఆర్ కాళేశ్వరం ప్రాజెక్టును మూడేళ్లలోనే పూర్తి చేసి చూపెట్టారు. కానీ ఇవ్వాళ కాంగ్రెస్ అసమర్థతతో మళ్లీ ఉమ్మడి రాష్ట్రంలో లాగా తాగునీటికి కటకట ఏర్పడింది. పట్టణాలు, పల్లెలు అనే తేడా లేకుండా మళ్లీ ట్యాంకర్ల దందా మొదలయ్యింది. రేవంత్ కు ప్రజల పట్ల సోయి లేదు, పరిపాలన అంటే తెలియదు, కొత్తవి సృష్టించే తెలివిలేదు. "కమిషన్స్ ఆఫ్ ఎంక్వైరీ యాక్ట్"లోని సెక్షన్ 8(B) ప్రకారం ఎవరి మీదైనా అభియోగాలు మోపే ముందు వారి అభిప్రాయాలను కూడా రికార్డ్ చేయాలి.. కానీ అది జరగలేదు. నివేదిక పూర్తికాక ముందే, అధికారికంగా బయటకు రాకముందే అసెంబ్లీలో చర్చించడం, మీడియాకు లీకులు ఇవ్వడం వెనుక ముమ్మాటికీ రాజకీయ కుట్ర దాగి ఉంది. ఈ విచారణ ప్రక్రియ అంతా లోపభూయిష్టంగా సాగింది, సహజ న్యాయ సూత్రాలను తుంగలో తొక్కి ఏకపక్షంగా ఒక పార్టీకి అనుకూలంగా ఈ నివేదిక రిపోర్ట్ తయ్యార్ చేసారు. కాళేశ్వరం ప్రాజెక్టుపై బురద చల్లి, తెలంగాణ తొలి ముఖ్యమంత్రి కెసిఆర్, మాజీ మంత్రి సిద్దిపేట ఎమ్మెల్యే తన్నీరు హరీష్ లను బద్నాం చేయాలని చూసిన ప్రభుత్వానికి ఈ తీర్పు చెంపపెట్టు వంటిది. విచారణకు మేము వ్యతిరేకం కాదు, కానీ ఆ విచారణ పారదర్శకంగా ఉండాలి.. కమిషన్ ల పేరుతో కక్ష సాధింపు రాజకీయాలు సరైనవి కావు అని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో ఉప్పల్ నియోజకవర్గ పరిధిలోని అన్ని డివిజన్ల మాజీ BRs పార్టీ కార్పొరేటర్లు BRS పార్టీ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.



## రెండున్నరేండ్లుగా మాటలతో మభ్యపెడుతున్న మోసపు కాంగ్రెస్ సర్కార్

**జయభేరి, ఉప్పల్ :**

ఎన్నికల ముందు ఆర్టీసీ కార్మికుల సంక్షేమం అంటూ అలవిగాని హామీలిచ్చి.. రెండున్నరేండ్లుగా మాటలతో మభ్యపెడుతున్న మోసపు కాంగ్రెస్ సర్కార్ ను నిలదీస్తూ.. తిరగబడ్డ ఆర్టీసీ సిబ్బంది. కుషాయిగూడ డిపో వద్ద ధర్నా కు సంఘీభావం తెలిపిన ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి. ఆర్టీసీని ప్రభుత్వంలో విలీనం చేయాల్సిందేనని నినదించి.. ఉద్యోగ భద్రత కల్పించాలని డిపోలు దద్దరిల్లేలా గర్జించింది. డిమాండ్లు నెరవేర్చకపోతే మరో సకల జనుల సమ్మె తప్పదని రేవంత్ సర్కార్‌కు హెచ్చరిక. ఆర్టీసీ సమ్మెను భగ్నం చేసే కుట్ర జరుగుతోంది. కుట్రలు కాదు కావాల్సింది.. పరిష్కారం. ఆర్టీసీ కార్మికులకు ఇచ్చిన హామీలను నెరవేర్చాలి. లేదంటే ఉద్యమం ఉదృతం చేస్తాం. అని ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి తెలిపారు. ఈ కార్యక్రమంలో BRS పార్టీ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## పీర్జాదిగూడ చెరువులో గుర్రపు డెక్క తొలగింపు కార్యక్రమం ప్రారంభం

- పనులను పర్యవేక్షించిన తుంగతుర్తి రవి



**జయభేరి, మేడిపల్లి :**

మల్కాజిగిరి మున్సిపల్ కార్పొరేషన్ బోడుప్పల్ సర్కిల్ 10 డివిజన్ పీర్జాదిగూడలోని చెరువులో గుర్రపు డెక్క తొలగింపు కార్యక్రమాన్ని పరిశీలించి అధికారులతో మాట్లాడి గుర్రపుడెక్క పూర్తిగా తొలగించే వరకు పనులను ఆపకుండా తొలగించాలని, దీని వల్ల పరిసర ప్రాంత ప్రజలు దోమలతో తీవ్ర ఆరోగ్య సమస్యలు ఎదుర్కొంటున్నారని పీర్జాదిగూడ మున్సిపల్ కార్పొరేషన్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు, ఆర్.వి ఫౌండేషన్ చైర్మన్ తుంగతుర్తి రవి అన్నారు. చెరువులో నుండి తీసిన గుర్రపు డెక్క వ్యర్థలను తీసిన వెంటనే తరలించాలని, అలాగే ఈ గుర్రపు డెక్క తొలగింపు చర్యలకు స్పందించి, చర్యలు చేపట్టిన అదుకారులకు, మాజీ ప్రజా ప్రతినిధులకు కృతజ్ఞతలు తెలిపిన రవి. ఈ కార్యక్రమంలో మనిరాం నాయక్, మహ్మద్ మజర్, నాగరాజు, శరత్ గౌడ్ తదితరులు పాల్గొని గుర్రపు డెక్క తొలగింపు కార్యక్రమాన్ని పరిశీలించారు.



## సరోజ్ రెడ్డి ఆర్థిక సహాయం

**జయభేరి, దేవరకద్ర :**

మహబూబ్ నగర్ జిల్లా దేవరకద్ర నియోజకవర్గం పరిధిలోని కౌకుంట్ల మండలం తిరుమలపూర్ లో నిరంజన్ నూతన గృహప్రవేశానికి హైకోర్టు న్యాయవాది, బీఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకుడు మందడి సరోజ్ రెడ్డి గురువారం మహాజరయ్యారు. ఈ సందర్భంగా నిరంజన్ కు రూ. 15 వేల ఆర్థిక సహాయాన్ని సరోజ్ రెడ్డి అందజేశారు.

# ఏబీ విల్లాస్.. పైసా ఖల్లాస్..!

- భగీరథ నీరు కావాలా @7వేలు
- రూ. 2 వేలు ప్రతి నెల మెయింటెనెన్స్
- ఇల్లు కడితే రూ.9000 ఇవ్వాల్సిందే
- ఏబివిల్లాస్ డెవలప్మెంట్ పేరిట పైసా వసూల్ పర్వం
- గేటెడ్ కమ్యూనిటీ కూడా కాదు ఇన్ని చిత్రాలా..?

**జయభేరి, షాద్ నగర్ :**



ఏబీ విల్లాస్ అంటే మంచి ప్రశాంతత ఉంటుందని సౌమ్యులతో సహవాసం నడుస్తుందని గొప్పగా ఉంటుందని పెద్దగా ఆలోచించి ఏబి విల్లాస్ లో అడుగుపెట్టిన యజమానులకు సొసైటీ డెవలప్మెంట్ పేరిట ఓ బృందం పైసా వసూల్ కు పాల్పడుతుందని యజమానులు కొందరు వాపోతున్నారు. షాద్ నగర్ పట్టణంలో పేరుగాంచిన ఏబీ విల్లాస్ లో ప్రస్తుతం మిషన్ భగీరథ పనుల కోసం ఇంటి యజమాని 7వేల రూపాయలు చెల్లించాలని డిమాండ్ చేస్తున్నారని ఇదెక్కడి డిమాండ్ అని యజమానులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. ఏబీ విల్లాస్ లో కొందరు రింగుగా ఏర్పడి డెవలప్మెంట్ పేరిట పైసా వసూల్ కార్యక్రమాన్ని పెట్టారని మీడియాతో బాధితులు అంటున్నారు. ఇల్లు కట్టిన వారు డెవలప్మెంట్ పేరిట తొమ్మిది వేల రూపాయలు చెల్లించాలని, ఆ తర్వాత మిషన్ భగీరథ కోసం ఏడు వేల రూపాయలు ఇవ్వాలని, ప్రతినెల మెయింటెనెన్స్ కోసం 2000 రూపాయలు చెల్లించాలని డెవలప్మెంట్ సొసైటీ పేరిట వసూళ్లకు పాల్పడుతున్నారని ఇది అక్రమమని బాధితులు అంటున్నారు. ఏబీ విల్లాస్ లో మొత్తం 110 ఇండ్లు ప్రాజెక్ట్ అని ఇందులో 50 శాతానికి పైగా ఇండ్ల యజమానులు నివసిస్తున్నారని ఇప్పుడు ప్రతి పనికి డబ్బులు వసూలు చేస్తే ఎలా కడతారని అంటున్నారు. ఏబీ విల్లాస్ గేటెడ్ కమ్యూనిటీ కూడా కాదని, ఈ డెవలప్మెంట్ వసూళ్లు చూస్తుంటే చిత్రాలు కనిపిస్తున్నాయని కొందరు మీడియాతో అంటున్నారు. కొంతమంది నాయకులు సొసైటీలో చేరి డబ్బులు వసూలు చేయడమే పనిగా పెట్టుకున్నారని ఓ ఇంటి యజమాని నివ్వెరపోతున్నాడు. గతంలో అధికారంలో ఉన్న పార్టీకి చెందిన వారు ఇక్కడ అజమాయిషీ చలాయించగా, ఇప్పుడు ప్రస్తుత అధికార పార్టీకి చెందిన నాయకుడి చేత పైసా వసూల్ కార్యక్రమం చేపడుతున్నారని ఇది సబబు కాదని పేర్కొంటున్నారు. ఇలాగే అక్రమ వసూళ్లకు పాల్పడితే పెద్ద ఎత్తున ఆందోళన చేపట్టాల్సి ఉంటుందని, ఉపయోగకరమైన యజమాను లబ్ధి చేకూరే పనులు ఏవైనా అంగీకరిస్తామని కానీ ఇలా ప్రతినిత్యం వసూళ్లకు పాల్పడితే సహించేది లేదని ఓ ఇంటి యజమాని మీడియాకు తెలిపారు.

## ప్రధానమంత్రి సంసద్ ఖేల్ ముగింపు వేడుకను జయప్రదం చేద్దాం

- బిజెపి దేవరకద్ర నియోజకవర్గ ఇన్చార్జి కొండ ప్రశాంత్ రెడ్డి



**జయభేరి, దేవరకద్ర :**

మహబూబ్ నగర్ జిల్లా కేంద్రంలో ఈ నెల 24న జరగనున్న ప్రధానమంత్రి సంసద్ ఖేల్ ముగింపు వేడుకను జయప్రదం చేద్దామని బిజెపి మహబూబ్ నగర్ జిల్లా దేవరకద్ర నియోజకవర్గ ఇన్చార్జి కొండ ప్రశాంత్ రెడ్డి సూచించారు. ఆరోజు సాయంత్రం 4 గంటలకు జిల్లా స్టేడియం గ్రౌండ్ వేదికగా ఈ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు ఆయన తెలిపారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా తెలంగాణ గవర్నర్ శివప్రతాప్ శుక్ల హాజరవు తున్నారన్నారు. అలాగే ఈ కార్యక్రమానికి అంతర్జాతీయ విమెన్ క్రికెటర్ డైన్ డేవిడ్, గొంగిడి త్రిష రెడ్డి, డబ్ల్యూ పి ఎల్ క్రికెట్ ప్లేయర్ త్రిష పూజిత లు కూడా హాజరవు తున్నారన్నారు. ఈ సందర్భంగా గవర్నర్ శివ ప్రతాప్ శుక్ల చేతుల మీదుగా బహుమతుల ప్రధాన ఉత్సవం కార్యక్రమం తో పాటు వివిధ సంస్కృతిక కార్యక్రమాలు కూడా నిర్వహిస్తున్నట్లు ఆయన తెలిపారు. కావున ఈ వేడుకను విజయవంతం చేసేందుకు నియోజకవర్గ ప్రజలు, క్రీడాభిమారులు, యువకులు పెద్ద ఎత్తున తరలి రావాలని కొండ ప్రశాంతి రెడ్డి కోరారు. మహబూబ్ నగర్ పార్లమెంట్ పరిధిలో యువత పెద్ద ఎత్తున కీడారంగంలో రాణించేందుకు ఎంపీ డీకే అరుణమ్మ ఆధ్వర్యంలో ఇదివరకే నిర్వహించిన ప్రధానమంత్రి సంసద్ ఖేల్ మహోత్సవానికి యువత నుంచి విశేష స్పందన లభించిందన్నారు. ఈ క్రీడా పోటీలకు పెద్ద ఎత్తున క్రీడాభిమానులు, క్రికెట్, కబడ్డీ, వాలీబాల్, ఖో ఖో పోటీలలో మండల, అసెంబ్లీ నియోజకవర్గ, పార్లమెంట్ స్థాయిలలో నిర్వహించిన పోటీలకు క్రీడాకారులు పెద్ద ఎత్తున ఉత్సాహంగా పాల్గొన్నట్లు కొండ ప్రశాంత్ రెడ్డి తెలిపారు.

# కొంతమంది వ్యక్తులు ప్లాట్ల రూపంలో కబ్జా

- దేవరకొండ మున్సిపాలిటీ పరిధిలో సర్వేనెంబర్ 657 లోగల ప్రభుత్వ భూమి కబ్జా కు గురి అవుతున్న భూమి నీ ప్రభుత్వం స్వాధీన పరుచుకోవాలి.
- మునిసిపల్ కమిషనర్ పూర్ణచందర్రావుకి వినతి పత్రం అందజేయుట
- సామాజికవేత్త, బీసీ సంక్షేమ సంఘం రాష్ట కార్యదర్శి డాక్టర్ చింతపల్లి శ్రీనివాస్ గౌడ్ డిమాండ్

**జయభేరి, దేవరకొండ :**



దేవరకొండ పట్టణంలో జాతీయ బీసీ సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో మున్సిపాలిటీ పరిధిలోని సర్వేనెంబర్ 657 గల ప్రభుత్వ భూమిలో అక్రమంగా ఇంటి నిర్మాణం, కొంతమంది వ్యక్తులు ప్లాట్ల రూపంలో కబ్జా చేస్తున్న వ్యక్తులపై చర్యలు తీసుకుంటూ స్వాధీనం చేసుకోవాలని దేవరకొండ మున్సిపల్ కమిషనర్ పూర్ణచందర్ కి వినతి పత్రాలు అందజేశారు. ఈ సందర్భంగా సామాజికవేత్త బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర కార్యదర్శి డాక్టర్ చింతపల్లి శ్రీనివాస్ గౌడ్ మాట్లాడుతూ దేవరకొండ మున్సిపాలిటీ పరిధిలోని సర్వేనెంబర్ 657లో డిండి హైవే రోడ్ ఎల్ఐసి ఆఫీస్ వెనుక భాగాన బంజారా కాలనీ తూర్పు భాగాన కొంతమంది అక్రమంగా ప్రభుత్వ భూమిని ఆక్రమిస్తూ గృహ నిర్మాణాలు చేస్తున్నారు. కొంతమంది వ్యక్తులు ప్లాట్ల రూపంలో కబ్జా చేస్తూ రాళ్లతో హద్దులు నిర్మాణం చేసుకొని ప్రభుత్వ భూమిని కాజేయడానికి ప్రయత్నం చేస్తున్నారు. దీనివలన ప్రభుత్వ కార్యాలయాలకు ప్రభుత్వ అవసరాలకు భవిష్యత్తులో ఇబ్బంది ఏర్పడే అవకాశం ఉంటుంది. అక్రమంగా భూమిలోఇండ్ల నిర్మాణం చేస్తూ కొంతమంది హద్దురాళ్లతో కబ్జాకు గురి చేయడం వల్ల భూదోపిడి జరుగుతుంది. ప్రజా ప్రయోజనాల దృశ్య ఇట్టి భూమిని స్వాధీన పరుచుకొని ప్రభుత్వ అవసరాలకు వినియోగించుకుంటే మంచిగుంటుందని మా అభిప్రాయం. భూమిని పరిశీలించి సదరు వ్యక్తులపై చట్టపరమైన చర్యలు తీసుకుంటూ ప్రభుత్వ భూమి కాపాడాలని మా యొక్క మనవి. ఈ కార్యక్రమంలో రెడ్డి కోటేశ్వరరావు, పున్న వెంకటేష్‌నేత, తదితరులు పాల్గొన్నారు.

## అలియాబాద్ లో నూతన రైస్ డిపోను ప్రారంభించిన మున్సిపల్ చైర్మన్

- వినియోగదారులకు నాణ్యమైన బియ్యాన్ని అందించాలని సూచన



**జయభేరి, శామీర్ పేట్, ఏప్రిల్ 23:**

అలియాబాద్ మున్సిపల్ పరిధిలో నూతనంగా ఏర్పాటు చేసిన స్వర్ణ హోల్ సెల్ రైస్ డిపోను మున్సిపల్ చైర్మన్ కంఠం శిరీష కృష్ణారెడ్డి ప్రారంభించారు. అనంతరం దుకాణ యజమాని కందుల శ్రవణ్ ను ఆయన అభినందించారు. ఈ సందర్భంగా మున్సిపల్ చైర్మన్ మాట్లాడుతూ పట్టణంలో రైస్ డిపోను ఏర్పాటు చేయడం పట్ల సంతోషం వ్యక్తం చేశారు. కస్టమర్లకు నాణ్యమైన బియ్యాన్ని అందిస్తూ వారి పట్ల నమ్మకంతో ఉండాలని సూచించారు. అదేవిధంగా లాభాలు అర్జిస్తూ మరింతగా ఎదగాలని ఆయన ఆకాంక్షించారు. కాగా మున్సిపల్ చైర్మన్ ను దుకాణ యజమాని శాలువాలతో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో స్థానిక నాయకులు, ప్రజలు తదితరులు పాల్గొన్నారు

# జనగణన శిక్షణ తరగ్గతుల సమయాన్ని మార్పు చేయండి

- తహసిల్దార్ కు ఉపాధ్యాయుల వినతి

**జయభేరి, దేవరకద్ర :**




ప్రస్తుతం ఎండలు బాగా ఉన్న నేపథ్యంలో 2వ, 3వ, 4వ విడతల శిక్షణ తరగతుల సమయంలో మార్పులు చేయాలని శిక్షణ పొందే ఉపాధ్యాయులు స్థానిక తహసిల్దార్ దీపికకు గురువారం విన్నవించుకున్నారు. ఉష్ణోగ్రతలతో పాటు ఆర్టీసీ సమ్మె దృష్ట్యా బస్సు సౌకర్యం లేనందున ప్రతిరోజు ఉదయం 8 గంటల నుండి మధ్యాహ్నం 1గంట వరకు మాత్రమే శిక్షణ నిర్వహించాలని వారు తహసిల్దారుకు కోరారు.
ఈ విషయాన్ని జిల్లా కలెక్టర్ దృష్టికి వెంటనే తీసుకెళ్లి తమకు సహకరించాలని వారు కోరారు. ఈ కార్యక్రమంలో టిఎస్ యుటిఎఫ్ దేవరకద్ర మండల అధ్యక్షుడు శంకర్ నాయక్, జిల్లా కార్యదర్శి అజయ్ దేవగల్ల, ఎం. వేణుగోపాల్ తదితర ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## పెద్దరాజమూర్ లో గ్రాడ్యుయేషన్ దినోత్సవం



**జయభేరి, దేవరకద్ర :**

మహబూబ్ నగర్ జిల్లా దేవరకద్ర నియోజకవర్గ పరిధిలోని దేవరకద్ర మండలం పెద్దరాజమూర్ పాఠశాల లో గురువారం గ్రాడ్యుయేషన్ డే దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. అలాగే పిటియం సమావేశాన్ని కూడా నిర్వహించారు. పాఠశాల చివరిదినాన్ని పురస్కరించుకొని విద్యార్థులకు తరగతుల వారిగా ఉపాధ్యాయులు ప్రగతి కార్డులను తల్లిదండ్రుల సమక్షంలో అందజేశారు. వేసవికాలంలో అధిక వేడిమి, తీవ్రమైన ఎండల దృష్ట్యా తగిన జాగ్రత్తతో ఉండాలని విద్యార్థులకు ఉపాధ్యాయులు సూచించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు కవిత, ఉపాధ్యాయుడు కే.వెంకటేశ్వర్లు మరియు విద్యార్థుల తల్లిదండ్రులు, ఆయా తరగతుల విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# ప్రభుత్వ పాఠశాలల్లోనే నాణ్యమైన విద్య

- అసిస్టెంట్ ప్రొఫెసర్ డాక్టర్ రవికుమార్
- లక్ష్మీపల్లి ప్రాథమిక పాఠశాలలో అట్టహాసంగా ప్రగతి పత్రాల పంపిణి

**జయభేరి, దేవరకద్ర :**



ప్రభుత్వ పాఠశాలల్లో నాణ్యమైన విద్య అందుతుందని పాలమూరు విశ్వ విద్యాలయం అసిస్టెంట్ ప్రొఫెసర్, ఎన్ ఎస్ ఎస్ ప్రోగ్రాం అధికారి డాక్టర్ ఎస్. రవికుమార్ అన్నారు. మహబూబ్ నగర్ జిల్లా దేవరకద్ర మండలం లక్ష్మీపల్లి ప్రాథమిక పాఠశాలలో గురువారం ఆ పాఠశాల హెచ్ యం ఎస్. కల్పన అధ్యక్షతన జరిగిన విద్యార్థుల తల్లిదండ్రుల(పి టి యం ) సమావేశం, ప్రగతి పత్రాల ప్రదానోత్సవ కార్యక్రమానికి పి యు అసిస్టెంట్ ప్రొఫెసర్ డాక్టర్ ఎస్.రవి కుమార్,గ్రామ సర్పంచ్ పెద్ద మోని లక్ష్మి ఆంజనేయు లు, ఉప సర్పంచ్ కవిత నాగేశ్వర్ రెడ్డి, ఎఎం పి సి చైర్మన్ వాకిటి అరుణ లు ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సభలో అసిస్టెంట్ ప్రొఫెసర్ డాక్టర్ రవి కుమార్ మాట్లాడుతూ ప్రైవేట్ పాఠశాలలకు ధీటుగా ప్రభుత్వ పాఠశాలలు పని చేస్తున్నాయని అన్నారు. ప్రతి సబ్జెక్ట్ లో తగిన అర్హతలు, మంచి అనుభవం కలిగిన ఉపాధ్యాయులతో ప్రభుత్వ పాఠశాలల్లో గుణాత్మకమైన అందిస్తున్నారని అన్నారు. ప్రభుత్వ పాఠశాల ప్రగతి కి ప్రభుత్వం అన్ని విధాల సదుపాయాలు కల్పిస్తుందని అన్నారు.

విద్యార్థుల తల్లిదండ్రులు అలోచించి తమ పిల్లలను ప్రభుత్వ పాఠశాలల్లో చేర్పించి వారి భవిష్యత్తుకు బంగారు బాటలు వేయాలని కోరారు. విద్యార్థులు క్రమ శిక్షణతో చదువు కొని పాఠశాల కు, తల్లి దండ్రులకు గ్రామానికి గొప్ప పేరు ప్రఖ్యాతలు తెచ్చి పెట్టాలని సూచించారు.గ్రామ సర్పంచ్ పెద్ద మోని లక్ష్మి ఆంజనేయులు మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలల పటిష్టతకు, పేదల విద్యాభివృద్ధికి తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం విశేషంగా కృషి చేస్తుందని అన్నారు. ప్రభుత్వం కల్పిస్తున్న సదుపాయాలను సద్వినియోగం చేసుకొని విద్యార్థులు చదువులో రాణించాలని కోరారు. ఉప సర్పంచ్ కవిత నాగేశ్వర్ రెడ్డి మాట్లాడుతూ విద్యార్థులు ఇష్టంతో చదువు కోవాలని సూచించారు. పాఠశాల ఉపాధ్యాయులు అశ్విని చంద్రశేఖర్ మాట్లాడుతూ లక్ష్మి పల్లి ప్రాథమిక పాఠశాలలో 2025, 26 విద్యా సంవత్సరంలో విద్యాభివృద్ధికి చేపట్టిన విద్యా సామాజిక కార్యక్రమాలను వివరించారు. వచ్చే విద్యా సంవత్సరంలో ( 2026, 27) బడి ఈడు కలిగిన ప్రతి ఒక్కరినీప్రభుత్వ బడి లో చేర్చాలని కోరారు. వేసవి సెలవుల్లో విద్యార్థులు ఆరోగ్య రక్షణకు తగిన జాగ్రత్తలు పాటించాలని సూచించారు. ప్రగతి పత్రాల ప్రదానం లక్ష్మీ పల్లి ప్రాథమిక పాఠశాల లో 2025, 26 విద్యా సంవత్సరంలో ఒకటి నుంచి 5 వ తరగతి వరకు విద్యను అభ్యసించి పై తరగతులకు ఉత్తీర్ణతను విద్యార్థుల కు ప్రగతి పత్రాలను ప్రదానం చేశారు. కాగా ముఖ్య అతిథులు గా హాజరైన అసిస్టెంట్ ప్రొఫెసర్ డాక్టర్ రవి కుమార్ ను ఘనంగా సన్మానించారు. పాఠశాలలో ఈ విద్యా సంవత్సరం 5 వ తరగతి పూర్తి చేసుకున్న విద్యార్థులు స్వచ్ఛందంగా ముందుకు వచ్చి తాము చదువుకున్న పాఠశాలకు గుర్తుగా గోడ గడియారంను బహూకరించారు. ఇదిలా ఉండగా 5వ తరగతి విద్యార్థులకు 4 వ తరగతి విద్యార్థులు జ్ఞాపికలను అందజేసి ఘనంగా వీడ్కోలు పలికారు. ఈ కార్యక్రమంలో పాఠశాల హెచ్ ఎం ఎస్. కల్పన, ఉపాధ్యాయులు అశ్విని చంద్రశేఖర్, విజయ లక్ష్మి, నాగేశ్వర్ రెడ్డి, విద్యా వాలింటర్ వెంకట్రాములు, విద్యార్థులు తల్లిదండ్రులు తదితరులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.



## ముఖ్యమంత్రి, ఆర్యవైశ్య చైర్మన్, ఎమ్మెల్యే లకు ఆర్యవైశ్యుల కృతజ్ఞతలు

- వాసవి మాత జయంతిని ప్రభుత్వ అధికార దినోత్సవం గా ప్రకటించడంతో హర్షం

**జయభేరి, దేవరకద్ర :**

వాసవి మాత జయంతిని తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం అధికార దినోత్సవంగా జరుపుకోవాలని నిర్ణయించడంతో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, ఆర్యవైశ్య కార్పొరేషన్ చైర్మన్ కల్వ సుజాత లకు మహబూబ్ నగర్ జిల్లా దేవరకద్ర నియోజకవర్గం కేంద్ర ఆర్యవైశ్యులు గురువారం కృతజ్ఞతలు తెలిపారు. అలాగే దేవరకద్ర నియోజకవర్గ ఎమ్మెల్యే జి. మధుసూదన్ రెడ్డికి కూడా వారు కృతజ్ఞతలు తెలిపారు. శుభాకాంక్షలు తెలిపిన వారిలో ఆర్యవైశ్య సంఘం పట్టణ అధ్యక్షుడు కల్వకన్య శెట్టి, ఆర్యవైశ్య యువజన సంఘం జిల్లా, దేవరకద్ర పట్టణ అధ్యక్షుడు దోమ హరికాంత్, చంద్రయ్య, నాగులు, కిషోర్, ఆంజనేయులు, సుదర్శన్, సత్యనారాయణ లతోపాటు స్థానిక ఆర్యవైశ్యులు తదితరులు పాల్గొన్నారు.

## ఎమ్మెల్యే జిఎంఆర్ కు ధన్యవాదాలు తెలిపిన హైకోర్టు బార్ అసోసియేషన్



**జయభేరి, దేవరకద్ర :**

మహబూబ్ నగర్ జిల్లా దేవరకద్ర నియోజకవర్గ ఎమ్మెల్యే జి. మధుసూదన్ రెడ్డి (జిఎంఆర్) ను గురువారం హైదరాబాద్ లో హైకోర్టు బార్ అసోసియేషన్ అధ్యక్షులు మరియు కార్యవర్గ సభ్యులు, హైకోర్టు న్యాయవాదులు ధన్యవాదాలు తెలిపారు. ఓ కేసు విషయంలో వాదనలు వినిపించేందుకు హైకోర్టుకు హాజరైన ఎమ్మెల్యే జిఎంఆర్ ను వారంతా మర్యాదపూర్వకంగా కలిసి ఇటీవల రాష్ట్ర ప్రభుత్వం న్యాయవాదుల భద్రత చట్టం తీసుక వచ్చిన సందర్భంగా ఎమ్మెల్యే జిఎంఆర్ ను అభినందిస్తూ పుష్పగుచ్చాలను అందజేశారు.

## దళారులను నమ్మి రైతులు మోసపోవద్దు



**జయభేరి, తుర్కపల్లి, ఏప్రిల్ 23 :**

దళారులను నమ్మి రైతులు మోసపోవద్దని ఆలేరు మార్కెట్ కమిటీ చైర్మన్ అయినాల చైతన్య మహేందర్రెడ్డి అన్నారు. గురువారం తుర్కపల్లి మండలంలోని వాసాలమర్రి, చిన్న లక్ష్మాపురం, వెంకటాపురం, దత్తాయి పల్లి, ఇబ్రహీంపూర్, గ్రామాల్లో ఐకెపి ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాలను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ దాన్యం కొనుగోలు కేంద్రాలను రైతులు సద్వినియోగం చేసుకోవాలని అన్నారు. నాణ్యమైన ధాన్యాన్ని అమ్మి మంచి ధరను పొందాలని అన్నారు. దాన్యం కొనుగోలు కేంద్రాల్లో రైతులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా నిర్వాహకులు చూడాలని అన్నారు. ఈ కార్యక్రమంలో తహసిల్దార్ రవికుమార్, కాంగ్రెస్ మండల పార్టీ అధ్యక్షుడు ధనావత్ శంకర్ నాయక్, సర్పంచులు దొమ్మాట అనురాధ బాబు, శివరాత్రి లావణ్య జహంగీర్, కోమటిరెడ్డి సంతోష భాస్కర్ రెడ్డి, కర్రె మాధవి కరుణాకర్ గౌడ్, జేరుపోతుల కరుణాకర్, మన్నెపు రజిత తిరుపతి రెడ్డి, ఏపిఎం రమణ ,ఉప సర్పంచులు, వార్డు సభ్యులు, సీసీలు, రైతులు పాల్గొన్నారు

## ప్రభుత్వ పాఠశాలల్లో విద్యను అభ్యసిస్తున్న విద్యార్థులకు మంచి భవిష్యత్తు



**జయభేరి, తుర్కపల్లి, ఏప్రిల్ 23 :**

ప్రభుత్వ పాఠశాలల్లో విద్యనభ్యసిస్తున్న విద్యార్థులకు మంచి భవిష్యత్తు ఉంటుందని ప్రధానోపాధ్యాయురాలు అరుణ అన్నారు. గురువారం తుర్కపల్లి మండల కేంద్రంలోని ప్రాథమిక పాఠశాలలో చదువుకున్న విద్యార్థులకు బహుమతులు అందజేశారు. రెండవ తరగతి మొదటి ర్యాంకు సాధించిన జవిలికపల్లి వాసవి, రెండవ ర్యాంకు తేజశ్రీ మూడవ ర్యాంకు ఫాతిమా, లకు బహుమతులు అందజేశారు. అనంతరం నాలుగవ తరగతి విద్యార్థులు 5వ తరగతి విద్యార్థులకు తుది వీడుకోలు కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు ప్రాథమిక పాఠశాల నుండి ఉన్నత పాఠశాలకు విద్య అభ్యసించడానికి వెళ్తున్న విద్యార్థులు మంచిగా చదువుకొని తల్లిదండ్రులకు పేరు తీసుకురావాలని అన్నారు. ఈ సందర్భంగా విద్యార్థులు పలు సాంస్కృతిక కార్యక్రమాలను నిర్వహించారు.

## పేరూర్ లో భగీరథ మహర్షి జయంతి వేడుకలు

- కౌకుంట్ల, మహబూబ్ నగర్ లలో కూడా జయంతి వేడుకలు

**జయభేరి, దేవరకద్ర :**



మహబూబ్ నగర్ జిల్లా దేవరకద్ర నియోజకవర్గ పరిధిలోని కౌకుంట్ల మండలం పేరూర్ లో కులదైవం భగీరథ మహర్షి జయంతి వేడుకలను గురువారం ఘనంగా నిర్వహించారు. స్థానిక సగర సంఘం ఆధ్వర్యంలో ఈ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పేరూర్ సగర సంఘం అధ్యక్ష, కార్యదర్శులు చిలుక ఆంజనేయులు, ఆర్ సి సత్యనారాయణ ఆధ్వర్యంలో ఈ కార్యక్రమం జరిగింది. ఈ సందర్భంగా భగీరథ మహర్షి చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా జిల్లా సగర సంఘం ఉపాధ్యక్షుడు ఆర్.సి. శ్రీనివాస్ సాగర్, కౌకుంట్ల మండల సగర సంఘం అధ్యక్షుడు ఆర్. బి శ్రీనివాసులు, ఎం .రామచంద్రయ్య, ఎం.కృష్ణయ్య, నాగరాల ఆంజనేయులు, గౌని వెంకటయ్య, గౌని కృష్ణయ్య, గౌని రవి, శ్రీను, నర్సింహా, పుల్లన్న,నాగన్న, బీసీ సమాజ్ జిల్లా ఉపాధ్యక్షుడు గౌని సత్యనారాయణ సాగర్, లతోపాటు సాగర సంఘం యువకులు, సగర బంధువులు తదితరులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు. అలాగే కౌకుంట్ల మండల కేంద్రంలో కూడా భగీరథ మహర్షి జయంతి వేడుకలు నిర్వహించారు. అంతేకాకుండా మహబూబ్ నగర్ జిల్లా కేంద్రంలోని పద్మావతి కాలనీలో కూడా భగీరథ జయంతి వేడుకలు నిర్వహించారు.

## వేసవి సెలవుల్లో విద్యార్థులు జాగ్రత్తలు పాటిస్తూ ఆరోగ్యాన్ని కాపాడుకోవాలి

**జయభేరి, తుర్కపల్లి, ఏప్రిల్ 23 :**




వేసవి సెలవుల్లో విద్యార్థులు జాగ్రత్తలు పాటిస్తూ ఆరోగ్యాన్ని కాపాడుకోవాలని సర్పంచ్ సోమల వెంకటేశం అన్నారు. గురువారం తుర్కపల్లి మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో తల్లిదండ్రుల, ఉపాధ్యాయుల సమావేశ నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థులకు ప్రగతి పత్రాలను అందజేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ విద్యార్థులు వడదెబ్బ తగలకుండా ఉండాలంటే వేసవిలో మజ్జిగ, నిమ్మరసం ఎక్కువగా తీసుకోవాలని అన్నారు. అన్ని సౌకర్యాలు ఉన్నందున పిల్లల్ని ప్రభుత్వ పాఠశాలలను చేర్పించాలని అన్నారు. ప్రధానోపాధ్యాయుడు రాంపల్లి శ్రీనివాస్ మాట్లాడుతూ గత విద్యా సంవత్సరంలో పదవ తరగతి పరీక్షల ఫలితాల్లో నూటికి నూరు శాతం ఉత్తీర్ణత సాధించడం జరిగిందని అన్నారు. విద్యార్థులు పాఠ్యాంశాలతో పాటు వివిధ సహా పాఠ్య కార్యక్రమాల్లో సాధించిన ప్రగతిని తెలిపారు. ఈ కార్యక్రమంలో అమ్మ ఆదర్శ పాఠశాల కమిటీ చైర్మన్ సోమల కల్పన, ఉపాధ్యాయులు దేస శ్రీనివాసాచారి, పెద్ది బిక్షమయ్య, పలుగుల సతీశ్ కుమార్, దూదిపాల జ్యోతి, ముసుకుల సుజాత, చింతలపూడి విశ్వేశ్వర రావు, బీరెల్లి హరిత, బండి మధుకర్, రాజమైన అంబాజీ, అదరాసుపల్లి వెంకటలక్ష్మి, మల్లం చంద్రమౌళి, భూక్యా గోవింద్, నారి అనూష పాల్గొన్నారు.

## నేటితో బడి గంట ఆగింది

- రేపటి నుంచి విద్యార్థులకు వేసవి సెలవులు
- జూన్ 12న పాఠశాలలు పున: ప్రారంభం
- విద్యార్థులకు ప్రగతి పత్రాలు అందజేత
- తల్లిదండ్రుల వేసవి సెలవుల్లో జాగ్రత్త వహించాలి
- ప్రధానోపాధ్యాయులు వేణుమాధవ్ రెడ్డి

**జయభేరి, దంతాలపల్లి, ఏప్రిల్ 23:**



నేటితో బడి గంట ఆగింది, పాఠశాల విద్యా సంవత్సరం చివరి రోజున విద్యార్థులకు ప్రగతి పత్రాలు అందజేసిన పాఠశాలల ప్రధానోపాధ్యాయులు, జూన్ 12న పునః ప్రారంభం, మండలం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో 2025 26 విద్యా సంవత్సరానికి గాను పాఠశాల పాఠశాల ముగింపు రోజున పాఠశాల విద్యార్థుల తల్లిదండ్రుల మీటింగ్ ఏర్పాటు చేశారు.

ఈ సందర్భంగా ప్రధానోపాధ్యాయులు పి వేణు మాధవరెడ్డి విద్యార్థులకు ప్రగతి పత్రాలను విద్యార్థులకు అందజేశారు, తరగతుల వారీగా ర్యాంకులు సాధించి పాఠశాల స్థాయిలో అధిక మార్కులు సాధించిన విద్యార్థులకు సన్మానం చేశారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వేసవి సెలవులు వచ్చినందున విద్యార్థుల ఇంటి వద్ద ఉండే తీసుకోవాలని, అదేవిధంగా ఈ విద్యా సంవత్సరంలో పాఠశాలలో జరిగిన అభివృద్ధి ప్రగతి ప్రణాళికలను డిజిటల్ వీడియో ద్వారా తెలియజేశారు, ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయురాలు శ్రీదేవి, సుగుణ, మధు సురేంద్ర గుప్తా శ్రీనివాస్ రెడ్డి వెంకన్న తదితరలు ఉపాధ్యాయ బృందం, తల్లిదండ్రులు పాల్గొన్నారు.



## మహబూబ్ నగర్ కు గవర్నర్ రాక

**జయభేరి, దేవరకద్ర :**

మహబూబ్ జిల్లా కేంద్రానికి శుక్రవారం తెలంగాణ రాష్ట్ర గవర్నర్ శివ ప్రతాప్ శుక్ల వస్తున్నారు. ప్రధానమంత్రి సంసద్ ఖేల్ ముగింపు వేడుక నిర్వహిస్తున్న సందర్భంగా ఆయన జిల్లా కేంద్రానికి వస్తున్నారు. ఆరోజు సాయంత్రం 4 గంటలకు స్టేడియం గ్రౌండ్ లో ఆ వేడుకలో భాగంగా జరుగు క్రీడాకారుల బహుమతుల ప్రధానోత్సవ కార్యక్రమంలో ఆయన పాల్గొంటున్నట్లు దేవరకద్ర నియోజకవర్గం బిజెపి పార్టీ ఇన్చార్జి కొండ ప్రశాంత్ రెడ్డి తెలిపారు.

## ఆలయ గర్భగుళ్ల నిర్మాణ భూమి పూజ



**జయభేరి, అల్విన్ కాలనీ :**

అల్విన్ కాలనీ డివిజన్ ఎల్లమ్మబండ పరిధిలోని పీజేఆర్ నగర్ కాలనీలోని శ్రీశ్రీశ్రీ రేణుక ఎల్లమ్మ, పోచమ్మ తల్లీ అమ్మవార్ల ఆలయ గర్భగుళ్ల నిర్మాణ భూమి పూజ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా డివిజన్ మాజీ కార్పొరేటర్ దొడ్ల వెంకటేష్ గౌడ్ హాజరై, కాలనీ వాసులతో కలిసి కొబ్బరికాయ కొట్టి భూమి పూజా కార్యక్రమాన్ని ప్రారంభించడం జరిగింది. ఈ సందర్భంగా వెంకటేష్ గౌడ్ మాట్లాడుతూ.. రేణుక ఎల్లమ్మ పోచమ్మ తల్లి అశీసులతో ప్రజలందరూ సుఖసంతోషాలతో ఆయురారోగ్యాలతో ఉండాలని కోరుకున్నట్లు తెలియచేసారు. ఈ కార్యక్రమంలో సమ్మారెడ్డి, శివరాజ్ గౌడ్, శశి పట్వారి, షౌకత్ అలీ మున్నా, పోశెట్టిగౌడ్, అగ్రవాసు, సంగమేష్, మహేష్, బాలస్వామి, శ్రీనివాస్, రవీందర్, మహేష్, వెంకట్ తదితరులు పాల్గొన్నారు.

## బస్సును ఢీకొన్న కారు...

**జయభేరి, కడప :**

మైదుకూరు మండలం శ్రీనగరం వద్ద జాతీయ రహదారి పై ఆర్టీసీ బస్సును కారు ఢీకొంది. తిరుపతి నుండి హైదరాబాదుకు వెళుతుండగా ప్రమాం చోటు చేసుకుంది. కారులో ప్రయాణిస్తున్న ముగ్గురికి తీవ్ర గాయాలు ఇరువురికి స్వల్ప గాయాలు అయ్యాయి. ఆర్టీసీ బస్సును ఓవర్టేక్ చేయబోయిన సమయంలో ప్రమాదం జరిగింది. డ్రైవర్ నిద్రమత్తులో వున్నట్లు సమాచారం.

# పల్లెలో పచ్చని చెట్లు బూడిద పాలు

- వీర్లపల్లిలో ఏడేళ్ల కష్టం వృధా
- ఈ ఘాతుకానికి పాల్పడ్డవారిని చట్టపరంగా శిక్షించాలి

జయభేరి, షాద్ నగర్, ఏప్రిల్ 23 :



స్వచ్ఛమైన పచ్చని చెట్లు బూడిద పాలు. పచ్చని ప్రకృతిని చూసి ఓర్వలేక కొందరు అమానుషానికి ఒడిగట్టారు. ఏడేళ్ల పాటు అల్లారుముద్దుగా పెంచిన 'హరితహారం' చెట్లను జెసిబిలతో నిర్దాక్షిణ్యంగా పెకిలించి పాడు చేశారని వీర్లపల్లి గ్రామ సర్పంచ్ పాండు అన్నారు. రంగారెడ్డి జిల్లా షాద్ నగర్ నియోజకవర్గము నందిగామ మండలం వీర్లపల్లి గ్రామ పరిధిలోని సుమారు ఏడు సంవత్సరాల క్రితం పర్యావరణ పరిరక్షణ కోసం సుమారు 3 వేల మొక్కలను నాటారు. అవి ఇప్పుడు పెరిగి పెద్దవై గ్రామానికి చల్లని నీడను, స్వచ్ఛమైన గాలిని అందిస్తున్నాయి. అయితే, తాజాగా కొందరు వ్యక్తులు గ్రామ సర్పంచ్ కు తెలుపకుండా ఎటువంటి సమాచారం లేకుండానే దాదాపు అర ఎకరంలో ఏపుగా పెరిగిన ఈ చెట్లను జెసిబిలతో ధ్వంసం చేయడం జరిగింది. ఎంతో కష్టపడి పెంచిన చెట్లను ఇలా కళ్లముందే నాశనం చేస్తుంటే గ్రామస్తులు కన్నీరుమున్నీరవుతున్నారు. ఏడేళ్ల శ్రమ ఒకే రోజులో నేలమట్టం కావడంపై తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. లక్షలాది రూపాయల ప్రజా ధనంతో నాటిన మొక్కలను నాశనం చేసి ప్రజాధనాన్ని నిర్వీర్యం చేయడం ఏంటని ఆ హక్కు ఎవరిచ్చారని గ్రామస్తులు ప్రశ్నిస్తున్నారు.



**దోషులను వదిలిపెట్టే ప్రసక్తే లేదు సర్పంచ్ పాండు...**

ఈ ఘాతుకంపై స్థానిక సర్పంచ్ పాండు తీవ్రంగా స్పందించారు. ఏడు సంవత్సరాల క్రితం హరితహారం లో భాగంగా ఈ చెట్లను నాటడం జరిగిందని అవి ఇప్పుడు పెద్దదై స్వచ్ఛమైన గాలిని అందుస్తున్నాయని కానీ కొంతమంది స్వార్ధం తో వాటిని ధ్వంసం చేయడం ఎంతవరకు కరెక్ట్ అని అన్నారు.ధ్వంసమైన చెట్లను నేను స్వయంగా పరిశీలించాను గ్రామ సర్పంచ్ అయినా నాకు తెలియకుండా కుట్రతో కొంతమంది ఈ పని చేశారని ఇది ఏ మాత్రం సరైన విధానం కాదని అన్నారు.ఈ పనికి పాల్పడిన వారు ఎంతటి వారైనా సరే, వదిలిపెట్టే ప్రసక్తి లేదని వారిపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని అలాగే ఎవరైతే ఈ చర్యలకు పాల్పడ్డారో వారే స్వయంగా మళ్ళీ చెట్లను యధాస్థానంలో నాటలని అన్నారు. ఈ విషయాన్నీ ఉన్నతాధికారుల దృష్టికి తీసుకెళ్లి చట్టపరమైన కఠిన చర్యలు తీసుకునేలా పోరాడుతామని ఆయన హెచ్చరించారు. గ్రామ అభివృద్ధి కి అడ్డుకుంటున్నదేవరో ప్రజలు గమనిస్తున్నారని త్వరలో అన్ని విషయాలు తెలుస్తాయని అన్నారు.ఇట్టి విషయాన్నీ గ్రామ పంచాయతీ సెక్రటరీ గిరిజతో వివరణ అడుగగా తనకు కూడా ఈ విషయం తెలియదని సమాధానం ఇచ్చారు. దీనిపై ఎంపీడీఓ కు పిర్యాదు చేశామని అన్నారు. చెట్లు ధ్వంసం జరిగిన విషయం తెలుసుకొని ఫారెస్ట్ రేంజ్ ఆఫీసర్ హరి సంఘటన స్థలానికి వచ్చి పరిశీలించి ఈ విషయాన్నీ ఉన్నంతధికారులకు తెలియజేస్తానని అన్నారు.ఇందులో గ్రామపంచాయతీ సెక్రటరీ గిరిజ,గ్రామ ఉపసర్పంచ్ నాగయ్య, వార్డు సభ్యులు రాజు, శివలింగం, కల్పన, రాధ, శ్రీనివాస్ రెడ్డి, ఆల్వాల్ రెడ్డి, రామయ్య, మురళి, కుమార్, వేణు, శ్రీకాంత్, నవాజ్ రెడ్డి, రాము, నర్సింహా తదితరులు పాల్గొన్నారు.



## బూత్ లెవెల్ ఏజెంట్లే పార్టీకి పునాదులు

- పార్టీ డివిజన్ అధ్యక్షులు, ముఖ్య నాయకుల సమావేశానికి హాజరైన మధుయాష్కీ, డాక్టర్ వెన్నెల గద్దర్, మల్రెడ్డి రాంరెడ్డి

జయభేరి, ఎల్బీనగర్ :

బూత్ స్థాయి నుంచి పార్టీని బలోపేతం చేసినప్పుడే రాష్ట్రస్థాయిలో కాంగ్రెస్ పార్టీ పటిష్టమవుతుందని టీపీసీసీ ప్రచార కమిటీ చైర్మన్, మాజీ ఎంపీ మధుయాష్కి గౌడ్ పేర్కొన్నారు. బూత్ లెవెల్ ఏజెంట్ల ఎంపిక ప్రక్రియలో భాగంగా ఎల్బీనగర్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ డివిజన్ అధ్యక్షులు, ముఖ్య కార్యకర్తలతో సమావేశాన్ని గురువారం హయత్నగర్ టీ నగర్ లోని క్యాంప్ కార్యాలయంలో నిర్వహించడం నిర్వహించారు. మధు యాష్కి గౌడ్ తో పాటు, పిసిసి కోఆర్డినేటర్ తెలంగాణ రాష్ట్ర సాంస్కృతిక సారధి చైర్ పర్సన్ వెన్నెల గద్దర్, రోడ్ డెవలప్మెంట్ కార్పొరేషన్ చైర్మన్ మల్లెడ్డి రామ్ రెడ్డి హాజరయ్యారు. ఈ సందర్భంగా మధుయాష్కి మాట్లాడుతూ.. త్వరలో జరగనున్న ఎస్ఐఆర్ లో ఓట్లు తొలగింపులో జాగ్రత్తలు తీసుకోవాల్సిన అవసరం ఉందన్నారు. బెంగాల్, తమిళనాడు తదితర రాష్ట్రాలలో ఇష్టారీతిన ఓట్ల తొలగింపు ఆరోపణల నేపథ్యంలో ప్రతి కాంగ్రెస్ కార్యకర్త జాగ్రత్త వహించాలని సూచించారు. కాంగ్రెస్ పార్టీ కోసం కష్టపడి పనిచేసిన ప్రతి కాంగ్రెస్ కార్యకర్తకు తగిన గుర్తింపు లభించేలా తాను కృషి చేస్తున్నాను అని పేర్కొన్నారు. కార్యకర్తలకు నామినేటెడ్ పదవులు ఇవ్వాలని అధిష్టానానికి పలుమార్లు సూచించినట్లు పేర్కొన్నారు. ఇటీవల తమిళనాడు ఎన్నికల ప్రచారంలో భాగంగా రాష్ట్ర ఉప ముఖ్యమంత్రివర్యులు భట్టి విక్రమార్క గారితో కూడా పార్టీ బలోపేతం, కార్యకర్తల మనోవేదనను వివరించాలని పేర్కొన్నారు. అందుకే బిఎల్ ఏల నియామకంపై పార్టీ నాయకులు జాగ్రత్త వహించి.. నిబద్ధతతో పనిచేసే వారిని బిఎల్ఏగా ఎంపిక చేయాలని సూచించారు. రానున్న జిహెచ్ఎంసి ఎన్నికలకు ఇది ఎంతో ఉపయోగపడుతుందన్నారు. డాక్టర్ వెన్నెల గద్దర్ మాట్లాడుతూ.. అన్ని వర్గాలను సమైక్యం చేయడమే సంఘటన్ శ్రీజన్ ముఖ్య ఉద్దేశం అన్నారు. కాంగ్రెస్ పార్టీ ప్రజాస్వామ్య విలువలను కాపాడే పార్టీ, అన్ని వర్గాలకు రక్షణ కల్పిస్తుందన్నారు. ప్రజాస్వామ్యాన్ని కాపాడేందుకు దేశంలో కాంగ్రెస్ బలోపేతం అవడం ఆవశ్యకమన్నారు. బూత్ ఏజెంట్ల నియామకం తొందరగా పూర్తి చేసి ఇస్తే పీసీసీ కి పంపిస్తామన్నారు. మీ బీఎల్ఏ ల నియామకానికి సంబంధించి సూచనలు చేశారు. మల్ రెడ్డి రాంరెడ్డి మాట్లాడుతూ.. పార్టీ పునాదికి బూత్ ఏజెంట్లు చాలా కీలకమని.. కష్టపడి పని చేసే వారినే నియమించాలని నాయకులు, కార్యకర్తలకు సూచించారు. ఓటర్లతో నేరుగా పరిచయాలు ఉన్నవారిని బిఎల్ఏ లుగా నియమించాలన్నారు. జీహెచ్ఎంసీ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ గెలవాలంటే.. ఇప్పటినుంచే బలమైన పునాదులను వేయాలని సూచించారు. పార్టీ కోసం కష్టపడ్డ వారికి పదవుల్లో అవకాశం కల్పించాలన్నారు. కార్యక్రమంలో పిసిసి ప్రధాన కార్యదర్శులు, మాజీ కార్పొరేటర్లు, డివిజన్ల అధ్యక్షులు, మార్కెట్ కమిటీ డైరెక్టర్లు, దేవాలయ కమిటీ డైరెక్టర్లు, కాంగ్రెస్ పార్టీ అనుబంధ విభాగాలు యూత్ కాంగ్రెస్, ఎన్ఎస్ యుఐ, మహిళ, ఎస్సీ ఎస్టీ బీసీ మైనారిటీ ప్రతినిధులు హాజరయ్యారు.



## కాళేశ్వరం ప్రాజెక్టుపై హైకోర్టు తీర్పు కాంగ్రెస్ ప్రభుత్వానికి చెంపపెట్టు

- కాళేశ్వరం పై కాంగ్రెస్, బీజేపీల దుష్ప్రచారాన్ని తిప్పికొట్టిన తీర్పు
- ప్రభుత్వ వైఫల్యాలను కప్పిపుచ్చుకోవడానికే కేసీఆర్ పై అసత్య ఆరోపణలు.
- తెలంగాణ రైతాంగం సాధించిన విజయమిది



జయభేరి, దేవరకొండ :

కాళేశ్వరం ప్రాజెక్టులో ఎటువంటి అవినీతి జరగలేదని, మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ మరియు హరీష్ రావు గారిపై ఎటువంటి చర్యలు తీసుకోవద్దని హైకోర్టు ఇచ్చిన తీర్పు కాంగ్రెస్ ప్రభుత్వానికి, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కి గట్టి చెంపపెట్టులాంటిదని బిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షులు TVN రెడ్డి పేర్కొన్నారు.దేవరకొండ పట్టణంలోని పార్టీ కార్యాలయంలోలో నిర్వహించిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడుతూ గత రెండున్నర సంవత్సరాలుగా కాళేశ్వరం ప్రాజెక్టుపై లక్ష కోట్ల అవినీతి జరిగిందని కాంగ్రెస్ ప్రభుత్వం చేస్తున్న అసత్య ప్రచారాలను ఈ తీర్పు పూర్తిగా ఖండించిందన్నారు. ఈ తీర్పుతో తెలంగాణ ప్రజలకు, రైతులకు అసలు నిజం తెలిసిందని ఆయన పేర్కొన్నారు. కాళేశ్వరం ప్రాజెక్టుకు ఇప్పటి వరకు మొత్తం అయినా ఖర్చు సుమారు రూ. 94 వేల కోట్లు అయితే, లక్ష కోట్ల అవినీతి జరిగిందని దుష్ప్రచారం చేయడం కాంగ్రెస్ నాయకుల అజ్ఞానానికి నిదర్శనమన్నారు. కాళేశ్వరం ప్రాజెక్ట్ అంటే ఒక్క మెడిగడ్డ బ్యారేజ్ మాత్రమే కాదు అని అందులో 21 పంపు హౌజ్ లు, 15 సబ్ స్టేషన్ లు, రూజర్వాయర్లు, వందల కి. మీ సొరంగాలు, వేల కి. మీ కేనాల్స్, పిల్లకాలువలు, విజయవంతంగా KCR నిర్మించారని TVN రెడ్డి గుర్తుచేశారు.కాళేశ్వరం ప్రాజెక్టులో భాగంగానే SRSP పునరుజీవం (కాళేశ్వరం రివర్స్ పంపింగ్ ) ప్రాజెక్ట్ నిర్మించారాని అన్నారు.కేవలం కేసీఆర్ గారిని బద్నాం చేయడానికే కాంగ్రెస్ ప్రభుత్వం కుట్రపూరితంగా కాళేశ్వరం ప్రాజెక్టును నిరుపయోగం చేస్తోందని ఆయన విమర్శించారు. మేడిగడ్డ వద్ద 84 పిల్లర్లలో కేవలం రెండు పిల్లర్లు మాత్రమే కుంగిపోయినప్పటికీ, వాటిని మరమ్మతు చేయకుండా రాజకీయ లబ్ధి కోసం ఆలస్యం చేస్తున్నారని ఆరోపించారు. రైతుల సంక్షేమాన్ని పక్కన పెట్టి ప్రజలను తప్పుదోవ పట్టించడం కాంగ్రెస్, బీజేపీ లక్ష్యంగా పెట్టుకున్నాయని అని ఆయన విమర్శించారు. ఘోష్ కమిషన్ నివేదికను కోర్టు తిరస్కరించడంతో, కేసీఆర్ కి, బీఆర్ఎస్ పార్టీకి ఎలాంటి సంబంధం లేదని స్పష్టమైందని తెలిపారు. ఈ తీర్పును తెలంగాణ రైతాంగ విజయంగా స్వాగతిస్తున్నామని ఆయన పేర్కొన్నారు. ఇప్పటికైనా కాంగ్రెస్ ప్రభుత్వం తప్పుడు ప్రచారాలను మానుకుని, కాళేశ్వరం ప్రాజెక్టును త్వరగా పూర్తి చేసి రైతులకు అందుబాటులోకి తీసుకురావాలని ఆయన డిమాండ్ చేశారు.రాబోయే రోజుల్లో ప్రజలు మళ్లీ కేసీఆర్ నాయకత్వాన్ని కోరుకుంటారని ధీమా వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## గిన్నిస్ వరల్డ్ రికార్డు లక్ష్యంతో కరాటే కాటా ప్రదర్శన

- ప్రదర్శనలో పాల్గొనున్న ప్రముఖ కరాటే మాస్టర్ డాక్టర్ ఎ.వి. రామారావు

జయభేరి, పరవాడ:



హైదరాబాద్ గచ్చిబౌలి స్టేడియంలో ఈ నెల 26 వ తేదీ ఆదివారం నిర్వహించనున్న 2000 మందితో కూడిన భారీ కరాటే కాటా ప్రదర్శనలో విశాఖ స్టీల్ ప్లాంట్ ఉద్యోగి, ప్రముఖ కరాటే మాస్టర్ డాక్టర్ ఎ.వి. రామారావు పాల్గొననున్నారు. ఇప్పటికే నాలుగు ప్రపంచ రికార్డులు సాధించిన రామారావు (59) ఈ ప్రదర్శన ద్వారా మరోసారి గిన్నిస్ వరల్డ్ రికార్డు లక్ష్యంగా ముందుకు సాగుతున్నారు. రామారావు తనయులు డాక్టర్ లక్ష్మణ్ కుమార్, డాక్టర్ లోహిత్ కుమార్ గతంలో ఒక ప్రపంచ రికార్డు సాధించగా, ప్రస్తుతం మరో రికార్డు సాధనలో భాగంగా ఈ కార్యక్రమంలో పాల్గొంటున్నారు. అలాగే ఆయన శిష్యులు వి.వై.వి. ప్రసాద్, వి.వి.వి. గణేష్ కూడా ప్రదర్శనలో తమ ప్రతిభ చాటనున్నారు. గతంలో డా. రామారావు 30 గంటల పాటు నాన్‌చక్ రొటేషన్ చేయడం, 36 గంటల పాటు నిరంతర ప్రదర్శనతో రికార్డు నెలకొల్పడం, 421 కేజీల కడప స్లాబులను 45 సెకండ్లలో పగులగొట్టించడం వంటి విశేషాలు సాధించారు. అదేవిధంగా 678 మోటార్ బైకులు ఛాతీపై నుంచి వెళ్లే సాహసాన్ని విజయవంతంగా పూర్తి చేశారు. ఒక నిమిషంలో 15 బైకులను నడిపిన ఘనత కూడా ఆయన సొంతం. ఈసారి 2000 మందితో నిర్వహించే కరాటే కాటా ప్రదర్శనలో భాగంగా గిన్నిస్ వరల్డ్ రికార్డు సాధించేందుకు ఆయన తీవ్రంగా శిక్షణ పొందుతూ సిద్ధమవుతున్నారు. ఈ ప్రదర్శన విజయవంతం కావాలని ఆయన అనుచరులు, శిష్యులు ఆకాంక్షిస్తున్నారు.

## కాంగ్రెస్ పార్టీ మైనార్టీల ప్రాణం

జయభేరి, యాదగిరిగుట్ట :



మైనార్టీల అభివృద్ధి,సంక్షేమం పట్ల ప్రత్యేక శ్రద్ధ వహిస్తున్న కాంగ్రెస్ పార్టీకి తాము ఎప్పటికీ రుణపడి ఉంటామని యాదగిరిగుట్ట పట్టణ మైనారిటీ సెల్ అధ్యక్షుడు మొహమ్మద్ సలాం, మున్సిపల్ కోఆప్షన్ అభ్యర్థిగా నామినేషన్ వేసిన ఆయన సతీమణి మహమ్మద్ రహిమ సలాం అన్నారు. కాంగ్రెస్ పార్టీకి చేస్తున్న సేవలను గుర్తించి తమకు మున్సిపల్ కోఆప్షన్ పదవిని కేటాయించిన సందర్భంగా ఆ దంపతులు ప్రభుత్వ విప్, ఆలేరు ఎమ్మెల్యే బీర్ల ఐలయ్యను,ఆయన సతీమణి బీర్ల ఫౌండేషన్ చైర్ పర్సన్ బీర్ల అనిత మర్యాద పూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా మహమ్మద్ రహీమాసలాం దంపతులను ఆలేరు ఎమ్మెల్యే బీర్ల అయిలయ్య దంపతులు ఘనంగా శాలువాతో సత్కరించారు. కాంగ్రెస్ పార్టీ అభ్యున్నతికి పనిచేయాలని, మున్సిపల్ కోఆప్షన్ సభ్యురాలిగా ప్రజలలో మంచి పేరు ప్రతిష్టలు తీసుకురావాలని ఆలేరు ఎమ్మెల్యే బీర్ల అయిలయ్య దంపతులు వారికి సూచించారు. తమకు సహకరించిన యాదగిరిగుట్ట మున్సిపల్ చైర్ పర్సన్ గుండ్లపల్లి వాణి భరత్ గౌడ్,వైస్ చైర్మన్ బరిగే రమ్యారామచందర్, మున్సిపల్ కౌన్సిలర్లకు, కాంగ్రెస్ నాయకులకు రహిమ సలాం దంపతులు కృతజ్ఞతలు తెలిపారు.



## ప్రభుత్వ భూములు ఆక్రమించడం చట్టరీత్య నేరం

- పరవాడ మండల డిప్యూటీ తహశీల్దార్ ఎం. అరుణ్ కుమార్

జయభేరి, పరవాడ:

పరవాడ మండల పరిధిలోని మంత్రిపాలెం సర్వేనెంబర్ 266లో రాత్రికి రాత్రి కొండను తవ్వి కబ్జా చేస్తున్నారంటూ వస్తున్న పిర్యాదులు పై పరవాడ డిప్యూటీ తాసిల్దార్ ఎం అరుణ్ కుమార్ చర్యలు చేపట్టారు. మంత్రి పాలెం సర్వేనెంబర్ 266లో గురువారం రెవెన్యూ సిబ్బందితో హెచ్చరిక బోర్డులు పెట్టించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వ భూములు ఆక్రమిస్తే చర్యలు తప్పవని హెచ్చరించారు. ప్రభుత్వ భూములు ఆక్రమించడం చట్టరీత్య నేరమని ఇటువంటి చర్యలు పాల్పడిన వారిపై క్రిమినల్ కేసులు నమోదు చేస్తామని హెచ్చరించారు. ప్రజలు చట్టపరమైన నిబంధనలను గౌరవించాలని,ప్రభుత్వం భూములు జోలికి వెళ్లి ఇబ్బందులు కొని తెచ్చుకోవద్దని సూచించారు. అదేవిధంగా పెరిగిపోయిన భూముల ధరలుకు స్థలాలు కొనుగోలు చేయలేని పేదవారికి ప్రభుత్వ స్థలాలను తక్కువ ధరకు అమ్మ చూపే వారి నమ్మి కష్టపడిన సొమ్మును నష్టపోవద్దని హితవు పలికారు. మండలంలో ఎక్కడైనా ప్రభుత్వ భూములు ఆక్రమణకు గురి అయితే తమకు తెలియచేయాలని అటువంటి వారి పేర్లు గోప్యంగా ఉంచుతామని అన్నారు. ప్రభుత్వ భూముల రక్షణ మనందరి బాధ్యత అన్నారు.

## పరవాడ సబ్ స్టేషన్ పరిధిలో రేపు విద్యుత్ అంతరాయం



జయభేరి, పరవాడ:

పరవాడ మండలం ఏపీ ఈపీడీసీఎల్ ఈపి బోనంగి సెక్షన్ పరిధిలో శనివారం పలు ప్రాంతాలకు విద్యుత్ సరఫరాలో అంతరాయం ఏర్పడుతుందని ఏపీ ఈపీడీసీఎల్ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ పి మురళీకృష్ణ గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. పరవాడ సబ్ స్టేషన్ పరిధిలోని ఆర్ డి ఎస్ ఎస్ విద్యుత్తు పనుల నిర్వహణలో భాగంగా దేశపాత్రునిపాలెం, జాజుల వానిపాలెం, ధర్మారాయుడు పేట ఫీడర్ పరిధిలో జల్లెలపాలెం, డి ఆర్ పేట, శృంగార పాడు, బొట్టవానిపాలెం, మోటూరు వానిపాలెం, కొత్త వెన్నెల పాలెం, రేఖవాణిపాలెం, గొల్ల గుంట, గొల్ల గరువు తదితర గ్రామాలకు ఉదయం 9 గంటల నుండి మధ్యాహ్నం 2 గంటల వరకు విద్యుత్ సరఫరా పూర్తిగా నిలిపివేయబడుతుందని తెలిపారు. పైన తెలిపిన ప్రాంతాల విద్యుత్ వినియోగదారులు ఈ విషయాన్ని గమనించి సహకరించాలని ఈఈ మురళీకృష్ణ కోరారు.

## బీజేపీ యువ మోర్చా జిల్లా ప్రధాన కార్యదర్శిగా మూస రామకృష్ణ



జయభేరి, పరవాడ:

భారతీయ జనతా పార్టీ రాష్ట్ర అధ్యక్షుడు పి.వి.ఎన్. మాధవ్ ఆదేశాల మేరకు జిల్లా యువ మోర్చా అధ్యక్షుడు శ్రీరంగం రమేష్ సిఫార్సుతో పరవాడ మండలం ముత్యాలమ్మపాలెం గ్రామానికి చెందిన మూస రామకృష్ణను బీజేపీ అనకాపల్లి జిల్లా యువ మోర్చా ప్రధాన కార్యదర్శిగా రెండవసారి నియమితులైనట్టు అదేశాలు రావడంతో మూస తనపై నమ్మకంతో మరల బాధ్యతలు అందజేసిన నాయుకులకు సిపార్స్ చేసిన పార్టీ నాయుకులు అందరకి ప్రత్యేక ధన్యవాదములు తెలియజేస్తూ మండలంలో బీజేపీ బలోపేతానికి ఎంతగానో కృషి చేస్తాను అని తెలిపారు.

## విలియం షేక్స్పియర్ జయంతి




జయభేరి, దేవరకొండ :

మునగల కొండలరావు ప్రభుత్వ డిగ్రీ కళాశాల అటానమస్ దేవరకొండలో ఆంగ్ల విభాగం ఆధ్వర్యంలో విలియం షేక్స్పియర్ జయంతినీ పురస్కరించుకొని ఇంగ్లీష్ లాంగ్వేజ్ డే కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా కళాశాల ప్రిన్సిపాల్ ప్రొఫెసర్ రామావత్ రవి మాట్లాడుతూ ఇంగ్లీష్ భాష ప్రపంచంలో అత్యంత విస్తృతంగా ఉపయోగించే భాషల్లో ఒకటి అని ఇది అంతర్జాతీయ సంబంధాలు, విద్య, వ్యాపారం, టెక్నాలజీ వంటి అనేక రంగాల్లో కీలక పాత్ర పోషిస్తుంది పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఆంగ్ల అధ్యాపకులు డాక్టర్ ఎం. ప్రభాకర్, వి.యాదయ్య మరియు అధ్యాపకేతరులు విద్యార్థిని విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.



## మాజీ సీఎం నాదెండ్ల పార్థివ దేహానికి నివాళి అర్పించిన ఎమ్మెల్యే పంచకర్ల

**జయభేరి, పరవాడ:**

జనసేన పార్టీ పి ఏ సి చైర్మన్ ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర పౌర సరఫరాల శాఖ మంత్రి నాదెండ్ల మనోహర్ స్వగృహంలో మాజీ ముఖ్య మంత్రి నాదెండ్ల భాస్కర్ రావు పార్థివ దేహానికి పెందుర్తి ఎమ్మెల్యే పంచకర్ల రమేష్ బాబు పూలమాల వేసి నివాళి అర్పించారు.ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ మాజీ ముఖ్యమంత్రి సీనియర్ రాజకీయ నాయకులు నాదెండ్ల భాస్కర్ రావు అనారోగ్యంతో ఆస్పత్రిలో చికిత్స పొందుతూ అకాల మరణానికి చింతిస్తూ ఆయన పవిత్ర ఆత్మకు శాంతి కలగాలని భగవంతుడిని కోరుకుంటూ ఆయన మృతి పట్ల సంతాపం తెలియజేస్తూ నాదెండ్ల మనోహర్ గారి కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి పెందుర్తి ఎమ్మెల్యే పంచకర్ల రమేష్ బాబు తెలియజేశారు.వీరితోపాటు చోడవరం నియోజకవర్గం ఇంచార్జ్ పివిఎస్ఎన్ రాజు సంతాపం తెలియజేశారు.

## విద్యార్థినీల తల్లిదండ్రులకు సన్మానం



**జయభేరి, దేవరకొండ :**

తెలంగాణ గిరిజన మహిళా డిగ్రీ కళాశాల ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక లోని సంక్షేమ వారోత్సవాల్లో భాగంగా విద్యార్థినీల తల్లిదండ్రులకు, అధ్యాపక బృందానికి సమావేశం నిర్వహించినారు ఈ సమావేశంలో విద్యార్థినీల ప్రగతి గురించి, విద్యార్థినిలకు ఉండే ఉద్యోగ అవకాశాల గురించి కళాశాల అడ్మిషన్ల గురించి తల్లిదండ్రులకు తెలియచేయడం, వారిని సన్మానించడం జరిగింది ఈ కళాశాలలో డిగ్రీ పూర్తి చేసిన విద్యార్థినిలకు వివిధ కంపెనీల నుండి ఎన్నిక అయిన విద్యార్థినీల కు ఆఫర్ లెటర్స్ ను తల్లిదండ్రుల సమక్షంలో ఇవ్వటం జరిగింది. ఈ సమావేశానికి ముఖ్య అతిథిగా డాక్టర్ రవి నాయక్ తన అనుభవాన్ని కళాశాలలోని చదివిన తన కుమార్తెలు వాళ్ళు అభివృద్ధి చెందిన విషయాలు తెలియ చేశారు అని కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ ఎం. హరిప్రియ, అధ్యాపక బృందం , ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక కమిటీ సభ్యులు తెలియజేశారు.

## మున్సిపల్ వైస్ చైర్మన్ సోమ రజిని రాజశేఖర్ కు సన్మానం

- సగర కుల సంఘం ఆధ్వర్యంలో



**జయభేరి, తొర్రూరు, ఏప్రిల్ 23 :**

ఇటీవల ఎన్నికైన తొర్రూరు మున్సిపల్ వైస్ చైర్మన్ సోమ రజిని రాజశేఖర్ లను శ్రీ శ్రీ శ్రీ సగర భగీరథ మహర్షి జయంతి సందర్భంగా గురువారం హైదరాబాద్ రవీంద్ర భారతిలో సగర సంఘం రాష్ట్ర కమిటీ ఆధ్వర్యంలో ఎంపీ ఈటల రాజేందర్, సగర సంఘం రాష్ట్ర అధ్యక్షుడు ఉప్పరి శేఖర్ సగర, రాష్ట్ర కోశాధికారి కార్యదర్శి వడ్లకొండ కుమారస్వామి సగర, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి సత్యం సగర, రాష్ట్ర మహిళా అధ్యక్షురాలు స్రవంతి సగర, మారుతి సగర, హరికిషన్ సగర లు శాలువా కప్పి మెమొంటో అందజేసి ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ విద్యావంతురాలు, సగర బిడ్డ చిన్న వయసులో మున్సిపల్ వైస్ చైర్మన్ గా ఎన్నిక కావడం సగర కులానికి గర్వకారణమని అన్నారు. ప్రజా సేవలో ముందుండి మంచి ప్రజా ప్రతినిధిగా గుర్తింపు తీసుకురావాలన్నారు. మున్సిపల్ వైస్ చైర్మన్ సోమ రజిని రాజశేఖర్ మాట్లాడుతూ తమను సగర రాష్ట్ర కమిటీ, సగర కులస్తులు సన్మానం చేయడం సంతోషంగా ఉందన్నారు.

## హిందూ సమ్మేళనం కరపత్రాలు ఆవిష్కరణ

**జయభేరి, యాదగిరిగుట్ట, ఏప్రిల్ 23:**

ఈనెల 28న యాదగిరిగుట్ట పట్టణంలో జరిగే హిందూ సమ్మేళనం కరపత్రాలను ఆవిష్కరించారు. గురువారం యాదగిరిగుట్ట పట్టణంలోని శ్రీలక్ష్మీ నరసింహ స్వామి వారి సింహ ద్వారం దగ్గర కరపత్రాలను ఆవిష్కరించి హిందూ సమ్మేళనాన్ని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. రాష్ట్రీయ స్వయం సేవక్ సంఘ్ ప్రారంభమై వందేళ్లు పూర్తి చేసుకున్న సందర్భంగా జరుగుతున్న హిందూ సమ్మేళనంలో హిందువులంతా ఐక్యతతో రాజకీయాలకు, కులాలకతీతంగా పాల్గొనాలన్నారు. ఈ కార్యక్రమంలో హిందూ సమ్మేళన సమితి యాదగిరిగుట్ట అధ్యక్షుడు వెన్నకూచి మురళీ,ధర్మ కర్మ, కోశాధికారి జగిని నవీన్, ప్రధాన కార్యదర్శి బూడిద మత్స్యగిరి,కార్యవర్గ సభ్యులు కటకం లక్ష్మణ్, మహేష్,ప్రహ్లాద్,పల్లపు బాలయ్య,మోహనాచార్య, జానకిరాం,కంబాల సాయితేజ,బొజ్జ హరి కృష్ణ, సురేష్,సతీష్ తదితరులు పాల్గొన్నారు.

## సాయన్న సతీమణి మృతి కి ఎమ్మెల్యే సంతాపం

**జయభేరి, సికింద్రాబాద్ :**

దివంగత కంటోన్మెంట్ మాజీ ఎమ్మెల్యే జ్ఞాని సాయన్న సతీమణి గీత నిన్న పరమపదించడంతో కంటోన్మెంట్ ఎమ్మెల్యే శ్రీగణేష్ గురువారం అశోక్ నగర్ లోని వారి నివాసానికి వెళ్లి గీత పార్థివ దేహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఆమె వారి ఆత్మకు శాంతి చేకూరాలని భగవంతుని ప్రార్ధించి, వారి కుటుంబ సభ్యులకు తన ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు.

# రెండో రోజు.. ఆర్టీసీ కార్మికులకు సమ్మె

- మద్దతు తెలిపిన పలు రాజకీయ పార్టీలు

**జయభేరి, యాదగిరిగుట్ట, ఏప్రిల్ 23:**



ఆర్టీసీ కార్మికుల సమ్మె రెండో రోజు కొనసాగింది. గురువారం వివిధ రాజకీయ పార్టీల నేతలు ఆర్టీసీ కార్మికులకు మద్దతు తెలిపారు. ఆలేరు మాజీ ఎమ్మెల్యే గొంగిడి సునీతా మహేందర్‌రెడ్డి ఆర్టీసీ కార్మికులకు మద్దతు తెలిపి మాట్లాడారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన హామీలు అమలు చేయకుండా కార్మికులను రోడ్డున పడులా చేసిందన్నారు. ఆర్టీసీ కార్మికుల న్యాయమైన డిమాండ్లు పరిష్కరించే వరకు వారికి అండగా ఉంటామని, అవసరమైతే ఉద్యమాన్ని ఆర్టీసీ కార్మికులతో కలిసి ఉధృతం చేస్తామన్నారు. ఈ సందర్భంగా బిజెపి రాష్ట్ర కౌన్సిల్ మెంబర్ రచ్చ శ్రీనివాస్, జిజేపి పార్టీ పట్టణ అధ్యక్షులు కర్రె ప్రవీణ్ మాట్లాడుతూ ఎన్నో ఏళ్లుగా ఎన్నో సార్లు ఉద్యమాలు చేసినప్పటికీ సమ్మె చేసినప్పటికీ ఇంకా కూడా ఆర్టీసీ కార్మికులకు ప్రభుత్వంలో విలీనం చేయడం అనేది ఒక కలగానే మిగిలిపోయింది. ప్రతి ఒక్క ప్రభుత్వం చేతిలో ఈ యొక్క ఆర్టీసీ వంచనకు గురవుతుంది. తెలంగాణ ఉద్యమ సమయంలో ఒక మూల స్థంభంలాగా ఉండి పోరాటం చేసినటువంటి ఈ ఆర్టీసీ దుస్థితికి కారణం గత పాలకులు ప్రస్తుతం పాలకులే అనాడు బస్సులు బంద్ చేసి జనజీవనం స్తంభింపజేసి తెలంగాణ ఉద్యమ తీవ్రతను ఢిల్లీ దాకా పోయిందంటే దానికి కారణం ఆర్టీసీ కార్మికులు అని అన్నారు. ఉద్యోగులు న్యాయమైన డిమాండ్లు అడిగినా కూడా గత ప్రభుత్వం వీరిని మోసం చేసింది. ఇప్పుడున్న ప్రభుత్వం అంతకు మించి మోసం చేసి యూనియన్లను నిర్వీర్యం చేసి పోరాటం చేసే హక్కును కూడా ఈ ప్రభుత్వం కాలరాస్తుంది. ధర్నా చేసే స్వేచ్ఛ రాజ్యాంగం కల్పించడం హక్కు ఆ ధర్నా కూడా టెంటు లేకుండా ఎర్రటి ఎండల్లో కార్మికులు పోరాటం చేస్తున్నారు. ఆ టెంట్ ను కూడా పోలీసు వారితో తీసేసి రాక్షసంగా వ్యవహరిస్తుంది. ఏ యొక్క కార్మికునికి ప్రాణ నష్టం జరిగిన ఈ ప్రభుత్వం బాధ్యత వహించాల్సి ఉంటుంది. కావున తక్షణం రాష్ట్ర ప్రభుత్వం స్పందించి వారి న్యాయమైన కోరికను, డిమాండ్లను తీర్చి ఆర్టీసీని ప్రభుత్వంలో విలీనం చేయాలని, లేని పక్షంలో వీరితో పాటు బిజెపి నాయకులు పోరాటం చేస్తుందని హెచ్చరించారు. ఆర్టీసీ బస్సులు నిలిచి పోవడంతో యాదగిరిగుట్ట బస్టాండ్ నిర్మానుష్యంగా మారింది. కొన్ని అద్దె బస్సులు నడుపుతున్నా ప్రయాణికులకు మాత్రం ఇబ్బందులు తప్పడం లేదు. ప్రైవేట్ ట్రావెల్స్ యజమానులు మాత్రం ఇదే అదునుగా చేసుకొని ప్రయాణికుల నుండి ఇష్టారాజ్యంగా వసూలు చేస్తున్నారు. ఈ కార్యక్రమంలో జిజేపి పట్టణ కార్యదర్శి మందోజు నరేష్, పట్టణ కార్యదర్శులుఆలేటి కర్మ, దొమ్మాట ప్రభాకర్ రంగ సత్యం, బెలిదె అశోక్, తాళ్ల భాస్కర్ రెడ్డి, మిర్యాల కృష్ణ, లెంకలపల్లి శ్రీనివాస్, బోడ సురేష్, శ్రీశైలం, సుదగాని శివ, నవీన్, వంశీ, విజయ్, వినోద్, నరేష్, సాయి, బొమ్మ నరేష్, శ్యామ్, ప్రశాంత్ తదితరులు పాల్గొన్నారు.

# కురుమ సంఘం భవన నిర్మాణానికి శంకుస్థాపన

- ప్రభుత్వ విప్,ఆలేరు ఎమ్మెల్యే బీర్ల అయిలయ్య

**జయభేరి, యాదగిరిగుట్ట:**



అభివృద్ధి పనుల విషయంలో ప్రభుత్వం ఎల్లప్పుడూ ప్రజల పక్షాన నిలుస్తుందని,అన్ని వర్గాల అభివృద్ధే లక్ష్యంగా ప్రభుత్వం ముందుకు సాగుతుందని ప్రభుత్వ విప్, ఆలేరు ఎమ్మెల్యే బీర్ల అయిలయ్య తెలిపారు. గురువారం యాదగిరిగుట్ట మండలంలోని వంగపల్లి గ్రామంలో కురుమ సంఘం నూతన భవన నిర్మాణానికి బీర్ల అయిలయ్య భూమి పూజ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కురుమ సంఘం అభివృద్ధి కోసం ప్రభుత్వం ప్రత్యేక శ్రద్ధ తీసుకుంటుందని తెలిపారు. కురుమ సంఘ భవనం నిర్మాణం ద్వారా కురుమ సమాజానికి ఓ స్థిరమైన వేదిక లభిస్తుందని, సామాజిక, సాంస్కృతిక కార్యక్రమాలకు ఇది ఉపయోగపడుతుందని తెలిపారు. గ్రామీణ ప్రాంతాల్లో ఇలాంటి సంఘ భవనాలు సమాజ ఐక్యతను పెంపొందించడంలో కీలక పాత్ర పోషిస్తాయన్నారు. ఈ కార్యక్రమంలో ఆలేరు నియోజకవర్గం తెలుగుదేశం పార్టీ ఇంచార్జి రేగు బాల నరసయ్య, కాంగ్రెస్ పార్టీ జిల్లా జనరల్ సెక్రటరీ కానుగు బాలరాజు గౌడ్, వంగపల్లి గ్రామ సర్పంచ్ ఒగ్గు రవళి రాణ ప్రతాప్, ఉప సర్పంచ్ చిన్నం మల్లయ్య,మదర్ డైరీ డైరెక్టర్ కల్లేపల్లి శ్రీశైలం,కురుమ సంఘం అధ్యక్షుడు అచిన మల్లయ్య,ప్రధాన కార్యదర్శి జోగు మహేష్,యాదగిరిగుట్ట మాజీ ఉప సర్పంచ్ గుండ్లపల్లి భరత్ గౌడ్,పెద్ద కురుమ గోధుమ బీరయ్య, షెల్వోజి జోగు చంద్రయ్య, కురుమ సంఘం నాయకులు జోగు శంకర్,చిన్నం మల్లేష్,కళ్ళె వినోద్, అచిన కృష్ణస్వామి, ఒగ్గు నవీన్, ఎడపల్లి మహేష్, దయ్యాల బీరయ్య, బండి మహేశ్, ఒగ్గు భాస్కర్, జమ్ము మల్లేష్, మిరియాల మల్లయ్య, గుజ్జ సిద్ధులు, జోగు భాను,సంఘం సభ్యులందరూ తదితరులు పాల్గొన్నారు.

# టీబీ వ్యాధిపై అప్రమత్తంగా ఉండాలి

**జయభేరి, యాదగిరిగుట్ట :**



టీబీ వ్యాధిపై అప్రమత్తంగా ఉండాలని అడిషనల్ కమిషనర్ డాక్టర్ వీణ ధావన్ సూచించారు. ప్రజాపాలన ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యక్రమంలో భాగంగా టీబీ ముక్త్ భారత్ అభియాన్‌ను పురస్కరించుకొని గురువారం యాదగిరిగుట్ట మండలంలోని కాచారం గ్రామంలో మెడికల్ క్యాంప్ ఏర్పాటు చేశారు. మెడికల్ క్యాంప్‌లో భాగంగా టీబీ వ్యాధికి సంబంధించి పరీక్షలు నిర్వహించారు. తెమడ, రక్తం, బీపీ, షుగర్ పరీక్షలు నిర్వహించి టీబీపై గ్రామస్తులకు అవగాహన కల్పించారు. టీబీ ఎనిమిది రకాల మనుషులకు తొందరగా వ్యాపిస్తుందని వివరించారు. రెండు వారాలకు దగ్గు, జ్వరం, తెమ్మడలో రక్తం పడడం, ఛాతిలో నొప్పి, శ్వాస తీసుకోవడంలో కష్టంగా ఉండటం, బరువు తగ్గడం, గ్రంథులు వాపు వంటి లక్షణాలు ఉంటే యాదగిరిగుట్ట ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో వెంటనే పరీక్షలు చేసుకోవాలని సూచించారు. మెడికల్ క్యాంప్‌లో టీబీ జాయింట్ డైరెక్టర్ డాక్టర్ రాజేశామ్, డీఎంహెచ్‌వో డాక్టర్ మనోహర్, టీబీ ప్రోగ్రామ్ ఆఫీసర్ డాక్టర్ వంశీకృష్ణ, డబ్ల్యూహెచ్ఓ కన్సల్టెంట్ డాక్టర్ మహేష్, శ్రీఘన, యాదగిరిగుట్ట మెడికల్ ఆఫీసర్ డాక్టర్ పావని, గ్రామ సర్పంచ్ కొండా ఉపేందర్ రెడ్డి,ఉప సర్పంచ్ బర్మా మౌనిక, కమ్యూనిటీ హెల్త్ ఆఫీసర్ సిహెచ్ వెంకటయ్య,ఈశ్వర్, వైద్య సిబ్బంది తదితరులు పాల్గొన్నారు. క్యాంపులో మొత్తం 152 మంది రోగులను పరీక్షించినట్లు తెలిపారు.

**కిట్లు పంపిణీ చేసిన ఆలేరు ఎమ్మెల్యే బీర్ల అయిలయ్య**

యాదగిరిగుట్ట పట్టణంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో క్షయ వ్యాధిగస్తులకు మిత్ర పథకం ద్వారా పోషకాహార కిట్లను ప్రభుత్వ విప్, ఆలేరు ఎమ్మెల్యే బీర్ల అయిలయ్య పంపిణీ చేశారు. ఈ కిట్లలల్లో బియ్యం, పప్పులు, వేరుశనగలు, వంట నూనె, చిరుధాన్యాలు ఉంటాయని, రోగనిరోధక శక్తి పెంచి 6 నెలల చికిత్స సమయంలో త్వరగా కొలుకోవడానికి సహాయపడుతాయని బీర్ల అయిలయ్య వివరించారు. ఈ కార్యక్రమంలో వీణ ధావన్, యాదగిరిగుట్ట మున్సిపల్ చైర్‌పర్సన్ గుండ్లపల్లి వాణీ భరత్‌గౌడ్, డబ్ల్యూహెచ్ఓ కన్సల్టెంట్ డాక్టర్ మహేష్, శ్రీఘన, యాదగిరిగుట్ట మెడికల్ ఆఫీసర్ డాక్టర్ పావనితో పాటు వైద్య సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## యూపీలో రోడ్డు ప్రమాదం

- 11 మంది సజీవ దహనం

**జయభేరి, మీర్జాపూర్, ఉత్తర్‌ప్రదేశ్:**



ఉత్తర్‌ప్రదేశ్ రాష్ట్రంలోని మీర్జాపూర్ జిల్లాలో ఘోర రోడ్డు ప్రమాదం చోటుచేసుకుని 11 మంది ప్రాణాలు కోల్పోయిన విషాదకర ఘటన వెలుగులోకి వచ్చింది. ఈ ప్రమాదం బుధవారం రాత్రి డ్రమ్మండ్‌గంజ్ ప్రాంతంలోని బర్కా మోడ్ సమీపంలో జరిగింది. ప్రాథమిక సమాచారం ప్రకారం, కొండ దిగువ దారిలో వెళ్తున్న ఒక ట్రక్ అకస్మాత్తుగా బ్రేక్ ఫెయిల్ కావడంతో నియంత్రణ కోల్పోయి ముందున్న వాహనాలను ఢీకొట్టింది. ఈ క్రమంలో ఒక కారు, బొలెరో వాహనం మరియు మరో ట్రైలర్‌ను ఢీకొనడంతో తీవ్ర ప్రమాదం సంభవించింది. ఢీకొన్న వెంటనే బొలెరో మరియు కారు వాహనాల్లో మంటలు చెలరేగి అందులో ప్రయాణిస్తున్న వారు బయటకు రావడానికి అవకాశం లేకుండా పోయింది. ఈ దుర్ఘటనలో మొత్తం 11 మంది మృతి చెందగా, అందులో చిన్నపిల్లలు కూడా ఉన్నట్లు అధికారులు వెల్లడించారు. మృతుల్లో ఎక్కువ మంది ఒకే కుటుంబానికి చెందిన వారిగా సమాచారం అందుతోంది. ప్రమాద సమాచారం అందుకున్న వెంటనే పోలీసులు, అగ్నిమాపక సిబ్బంది సంఘటన స్థలానికి చేరుకుని సహాయక చర్యలు చేపట్టారు. ప్రమాదానికి ప్రధాన కారణంగా ట్రక్ బ్రేక్ ఫెయిల్ కావడం అనుమానిస్తున్నట్లు పోలీసులు తెలిపారు. ఘటనపై కేసు నమోదు చేసి పూర్తి స్థాయి దర్యాప్తు కొనసాగిస్తున్నారు. ప్రస్తుతం మృతుల వివరాలను సేకరించే ప్రక్రియ కొనసాగుతోంది. ఈ ఘటన స్థానికంగా తీవ్ర కలకలం రేపింది. బాధిత కుటుంబ సభ్యులు తీవ్ర విషాదంలో మునిగిపోయారు.



## కార్యకర్తల మధ్యన ఘనంగా KLR పుట్టినరోజు

- డివిజన్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు పున్న గణేష్ నేత

**జయభేరి, మహేశ్వరం :**

మహేశ్వరం నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్, మాజీ శాసనసభ్యులు కిచ్చన్న లక్ష్మారెడ్డి (KLR) 70వ జన్మదినాన్ని పురస్కరించుకొని శ్రీరామ కృష్ణాపురం డివిజన్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు పున్న గణేష్ నేత ఆధ్వర్యంలో శ్రీ ప్రసన్నాంజనేయ స్వామి దేవాలయంలో KLR పేరు మీద ప్రత్యేక పూజలు చేయించడం జరిగింది. అనంతరం కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు, నాయకులు, యువజన కార్యకర్తలు, మహిళా విభాగం, వివిధ కాలనీల వెల్ఫేర్ అసోసియేషన్ సభ్యుల మధ్యన భారీ కేక్ కట్ చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో రాష్ట్ర యువజన కాంగ్రెస్ పార్టీ నాయకులు చిలక ఉపేందర్ రెడ్డి, గడ్డి అన్నారం మార్కెట్ కమిటీ డైరెక్టర్ బండి మధుసూదన్ రావ్ శ్రీ ప్రసన్న ఆంజనేయ స్వామి దేవాలయం చైర్మన్ తలాటి రమేష్ నేత రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ నాయకులు గట్ల రవీంద్ర, దేవాలయం డైరెక్టర్లు బొడ్డుపల్లి మహేందర్, సాయి కుమార్, శ్యాంసుందర్ రావు, వెంకటేశ్వర్లు శ్రీ ఖిల్లా మైసమ్మ దేవాలయం చైర్మన్ సురేష్‌కుమార్, మాజీ చైర్మన్ పగిళ్ళ భూపాల్ రెడ్డి, రామకృష్ణ గౌడ్, పెద్ద ఊర సైదులు, కందుకూరి సుదర్శన్, గుణగంటి రమేష్ గౌడ్, దోర్నాల చంద్రమౌళి, సందీప్, ఆనంద్ కుమార్,పాలడుగు వెంకటేష్ గుప్తా కృష్ణారావు, పొట్ట బత్తిని నగేష్, చిలక రాజు సాయికుమార్, సంగం రమేష్, శ్రవణ్, శ్రీధర్ ITDES కోపరేటివ్ సొసైటీ అధ్యక్షులు వెంకటేశ్వర్లు ప్రధాన కార్యదర్శి రామారావు మార్గదర్శకాలని వెల్ఫేర్ అసోసియేషన్ అధ్యక్షులు వెంకట్ రెడ్డి, రాములు గౌడ్, శివలింగం, మోహన్ రెడ్డి, బాలరాజు సౌభాగ్యపురం కాలనీ వెల్ఫేర్ అసోసియేషన్ అధ్యక్షులు వెంకట్ రెడ్డి, నరసింహారెడ్డి, మూర్తి, వాసవి కాలనీ రోడ్ నెంబర్ 1/A వెల్ఫేర్ అసోసియేషన్ అధ్యక్షులు జెల్లా జగన్నాథం, మల్లేష్ యాదవ్ మహిళా విభాగం అధ్యక్షురాలు రేణుక, రమాదేవి, స్వరూప, మాధవి, కాంగ్రెస్ పార్టీ నాయకులు జహంగీర్, విప్లవ రెడ్డి, నగేష్, కాంగ్రెస్ పార్టీ నాయకులు, యూత్ కాంగ్రెస్ ఎమ్మెల్యే నాయకులు KLR అభిమానులు తదితరులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.



## పోషకాహారంతోనే ఆరోగ్యమైన జీవితం



**జయభేరి, దంతాలపల్లి, ఏప్రిల్23 :**

మండలం తూర్పు తండా డిఎన్ఆర్ తండా అంగన్వాడి సెంటర్ల ఆధ్వర్యంలో పోషక పక్వాడ కార్యక్రమాన్ని నిర్వహించారు పోషకాహారంతో కలిగే లాభాలను మంచి ఆరోగ్యమును గురించి లబ్ధిదారులకు వివరించారు, పోషకాలు కలిగిన ఆహారాన్ని తీసుకోవడం వల్ల ఈ రోగాలు సంభవించాలని బలమైన ఆరోగ్యాన్ని సమాజాన్ని ఏర్పాటు చేయాలంటే పోషక విలువలు కలిగినటు వంటి ఆహారం తీసుకోవాలని అన్నారు ఈ కార్యక్రమంలో అంగన్వాడి టీచర్లు పద్మ, నీల మౌనిక పాల్గొన్నారు.



# ముంబైపై చెన్నై ఘనవిజయం

ఐపీఎల్‌లో ఐదుసార్లు చాంపియన్లు చెన్నై సూపర్ కింగ్స్(సీఎస్‌కే), ముంబై ఇండియన్స్ మధ్య వాంఖడేలో గురువారం జరిగిన పోరులో సీఎస్‌కేనే విజయం వరించింది. క్రికెట్ అభిమానులు 'ఎల్‌క్లాసికో'గా పిలుచుకునే ఈ పోరును చెన్నై మొదట బ్యాట్‌తో తర్వాత బంతితో సత్తాచాటి పూర్తిగా ఏకపక్షంగా మార్చేసింది. సీఎస్‌కే నిర్దేశించిన 208 పరుగుల ఛేదనలో స్పిన్నర్లు అకీల్ హోసేన్ (4/17) నాలుగు వికెట్ల ప్రదర్శనకు తోడు నూర్ అహ్మద్ (2/23) స్పిన్ మాయాజాలానికి విలవిల్లాడిన ముంబై.. 19 ఓవర్లలో 104 పరుగులకు కుప్పకూలింది. దీంతో103 పరుగుల తేడాతో ఘనవిజయం సాధించిన చెన్నై ఐదో స్థానానికి ఎగబాకగా, ముంబై ఐదో ఓటమితో ఎనిమిదో స్థానంలో ఉంది. తిలక్ వర్మ (37), సూర్యకుమార్ (36) మినహా మిగిలినవారంతా సింగిల్ డిజిట్‌కే పరిమితమయ్యారు. మొదట టాస్ నెగ్గి బ్యాటింగ్‌కు వచ్చిన చెన్నై.. శాంసన్ (54 బంతుల్లో 101 నాటౌట్, 10 ఫోర్లు, 6 సిక్స్‌లు) శతకంతో కదం తొక్కడంతో నిర్ణీత ఓవర్లకు 6 వికెట్లు నష్టపోయి 207 పరుగులు చేసింది. ఘజన్‌ఫర్ (2/25), అశ్వని (2/37) చెరో రెండు వికెట్లు తీశారు.

11/3. భారీ ఛేదనలో 3 ఓవర్లకు ముంబై స్కోరది. తొలి ఓవర్లోనే అకీల్.. డానిష్‌ను ఔట్ చేసి వికెట్ల పతనానికి శ్రీకారం చుట్టగా రెండో ఓవర్లో ముకేశ్.. ప్రమాదకర డికాక్ (7)ను క్లీన్‌బౌల్డ్ చేశాడు.

తన రెండో ఓవర్లో అకీల్.. నమన్‌నూ డకౌట్ చేయడంతో ముంబై ఆత్మరక్షణలో పడింది. అప్పట్నుంచి ఆ జట్టు లక్ష్యం దిశగా అడుగులు వేయలేకపోయింది. పవర్ ప్లేలో సూర్య, తిలక్ క్రీజులో ఉన్నా ఆ జట్టు చేసింది 29 పరుగులే. సుమారు 9 ఓవర్ల పాటు క్రీజులో ఉన్న వీరిద్దరూ పెద్దగా బ్యాట్ ఝులిపించలేకపోవడంతో సాధించాల్సిన రన్‌రేట్ భారీగా పెరిగిపోయింది. అకీల్ తన రెండో స్పెల్‌కు బౌలింగ్‌కు వచ్చి ముంబై ఓటమిని ఖరారు చేశాడు. అతడు విసిరిన 11వ ఓవర్లో ఐదో బంతికి తిలక్‌ను బోల్తా కొట్టించి 73 పరుగుల నాలుగో వికెట్ భాగస్వామ్యానికి ముగింపు పలికాడు. నూర్ 13వ ఓవర్ వరుస బంతుల్లో హార్దిక్ (1), రూథర్‌ఫర్డ్‌ను వెనక్కిపంపాడు. అకీల్ తన ఆఖరి ఓవర్లో సూర్యను కూడా ఔట్ చేయడంతో చెన్నై విజయం ఖాయమైంది.

ఆ తర్వాత ముంబై బ్యాటర్ల పోరాటం ఆ జట్టు స్కోరుబోర్డును వంద పరుగుల మార్కును దాటించడం కోసమే సాగింది.

ఈ సీజన్‌కు ముందు భారీ అంచనాలతో చెన్నైకి ట్రేడ్ అయి తొలి మూడు మ్యాచ్‌లలో విఫలమైనా తర్వాత దుమ్మురేపుతున్న చేట (శాంసన్).. ముంబైతో మ్యాచ్‌లోనూ కదం తొక్కి ఈ సీజన్‌లో రెండో శతకం బాదాడు. మిగిలిన బ్యాటర్లలో ఎవరూ 25 పరుగుల మార్కును దాటకపోయినా సంజూకు అండగా నిలిచి సీఎస్‌కే భారీ స్కోరు చేయడంలో అతడికి తోడ్పాటు అందించారు. మూడు బౌండరీలు, ఓ సిక్స్‌తో జోరు మీద కనిపించిన కెప్టెన్ రుతురాజ్ (22)ను ఘజన్‌ఫర్ మూడో ఓవర్లోనే వెనక్కి పంపినా పవర్ ప్లేలో సంజూ జోరుకు ముంబై అడ్డుకట్ట వేయలేకపోయింది. హార్దిక్ 4వ ఓవర్లో 4, 6, 4, 4 రాబట్టిన అతడు.. బుమ్రా ఓవర్లోనూ కళ్లుచెదిరే సిక్స్‌తో అలరించాడు. మూడు బౌండరీలతో ఊపు మీద ఉన్న సర్ఫరాజ్ (14)ను పవర్ ప్లే ఆఖరి ఓవర్లో శాంట్నర్ క్లీన్‌బౌల్డ్ చేయడంతో సీఎస్‌కే రెండో వికెట్ కోల్పోయింది. దూబే (5) సైతం నిరాశపరిచినా చెన్నై భారీ ఆశలు పెట్టుకున్న బ్రెవిస్ (11 బంతుల్లో 21, 1 ఫోర్, 2 సిక్స్‌లు) ఎక్కువసేపు క్రీజులో నిలువలేకపోయాడు. అశ్వని 11వ ఓవర్లో బౌండరీతో ఫిఫ్టీ పూర్తిచేసిన సంజూ.. కార్తీక్ (18) అండతో స్కోరుబోర్డును ముందుకు నడిపించాడు. కార్తీక్‌ను బుమ్రా, ఒవర్టన్ (15)ను అశ్వని ఔట్ చేయడంతో సీఎస్‌కే 200 మార్కును అందుకుంటుందా? అని అనిపించింది. కానీ క్రిష్ చివరి ఓవర్లో తొలి బంతికే సిక్స్ బాది 90లలోకి వచ్చిన చేట.. నాలుగో బంతికి మరో సిక్స్, లాస్ట్ బాల్‌కు ఫోర్ కొట్టి ఈ సీజన్‌లో రెండో శతకాన్ని నమోదు చేశాడు.

**సంక్షిప్త స్కోర్లు**

చెన్నై: 20 ఓవర్లకు 207/6 (శాంసన్ 101*, గైక్వాడ్ 22, ఘజన్‌ఫర్ 2/25, అశ్వని 2/37);

ముంబై: 19 ఓవర్లకు 104 ఆలౌట్ (తిలక్ 37, సూర్య 35, అకీల్ 4/17, నూర్ 2/23)



# నేటి నుంచే థామస్, ఊబర్ కప్

ప్రతిష్టాత్మక బీడబ్ల్యూఎఫ్ థామస్, ఊబర్ కప్‌లకు వేళైంది. డెన్మార్క్ ఆతిథ్యమిస్తున్న ఈ టోర్నీ శుక్రవారం నుంచి మొదలుకానుంది. 2022 లో థామస్ కప్ విజేతగా నిలిచిన భారత జట్టు.. ఆ విజయాన్ని పునరావృతం చేయాలనే పట్టుదలతో ఉండగా ఊబర్ కప్‌లో అమ్మాయిలు ఏ మేరకు సత్తాచాటుతారనేది ఆసక్తికరం. థామస్ కప్ 2024 ఎడిషన్‌లో క్వార్టర్స్ చేరిన భారత్.. చైనా చేతిలో ఓడింది. గ్రూప్ 'ఏ'లో కెనడా, ఆస్ట్రేలియా, చైనాతో తలపడనున్న భారత్.. నేడు కెనడాతో జరుగబోయే మ్యాచ్‌తో టోర్నీని ఆరంభించనుంది. సింగిల్స్ విభాగాల్లో 2022 విజయంలో కీలకంగా వ్యవహరించిన హెచ్‌ఎస్ ప్రణయ్, లక్ష్యసేన్, శ్రీకాంత్‌తో పాటు యువ సంచలనం ఆయుష్ శెట్టి బరిలో ఉన్నారు. డబుల్స్‌లో ప్రపంచ మాజీ నంబర్ వన్ సాత్విక్, చిరాగ్ ద్వయం గాయంతో కోలుకుని బరిలోకి దిగుతుంది. ఎంఆర్ అర్జున్, హరిహరన్ సైతం బ్యాకప్‌గా ఉన్నారు. నేడు కెనడా మ్యాచ్‌తో థామస్ కప్ వేటను ఆరంభించనున్న భారత్.. 28న ఆస్ట్రేలియాతో 30న చైనాతో ఆడుతుంది. ఇక ఊబర్ కప్‌లో భాగంగా గ్రూప్‌ఏలో ఆతిథ్య డెన్మార్క్, ఉక్రెయిన్, చైనాతో భారత్ తలపడుతుంది. మిగిలిన మ్యాచ్‌లతో పోలిస్తే చైనాతో పోరు భారత అమ్మాయిలకు కఠిన పరీక్షే. డబుల్ ఒలింపిక్ విజేత పీవీ సింధు, యువ షట్లర్లు ఉన్నతి, తన్వి, దేవికా, ఇషాణి సింగిల్స్ విభాగాల్లో భారత టైటిల్ ఆశలు మోస్తుండగా డబుల్స్‌లో తనీషా.. సిమ్రన్, కవిప్రియ ద్వయానికి తోడు శృతి, ప్రియా జంట బరిలో ఉంది. ఊబర్ కప్‌లో భారత్.. నేడు డెన్మార్క్‌తో ఆడుతుంది.

# ప్రాచి, వంశిక పసిడి గురి

**జూనియర్ షూటింగ్ ప్రపంచకప్**

ఐఎస్‌ఎస్‌ఎఫ్ జూనియర్ షూటింగ్ ప్రపంచకప్‌లో భారత షూటర్ల పతక జోరు దిగ్విజ యంగా కొనసాగుతున్నది. గురువారం మహిళల 50మీటర్ల రైఫిల్ 3 పొజిషన్ విభాగంలో యువ షూటర్ ప్రాచి గైక్వాడ్ పసిడి పతకంతో మెరిసింది. ఆఖరి వరకు హోరాహోరీగా సాగిన ఫైనల్లో అద్భుత ప్రదర్శన కనబరిచిన ప్రాచి 354.6 పాయింట్లతో స్వర్ణం కైవసం చేసుకోగా, దర్యా చుప్రెస్ (354.4), ఎలెనా క్రెటీనినా (343.3) వరుసగా రజత, కాంస్య పతకాలు దక్కించుకున్నారు. అంతకు ముందు జరిగిన అర్హత రౌండ్‌లో 578 పాయింట్లతో భారత్ తరఫున ఏకైక షూటర్ ఫైనల్లోకి ప్రవేశించిన ప్రాచి..ప్రత్యర్థులకు దీటైన పోటీనిచ్చింది. మూడు రౌండ్లలో అంతకంతకు ఆధిక్యా న్ని పెంచు కుంటూ అగ్రస్థానం దక్కించు కుంది. మరోవైపు మహిళల జూనియర్ 10మీటర్ల ఎయిర్ పిస్టల్ తుది పోరులో భారత్‌కు చెందిన వంశిక చౌదరి (241.3) స్వర్ణ గురితో అదరగొట్టగా, సెజా ల్ కాంబ్లీ (239.6) రజత పతకాన్ని ముద్దాడింది. పురుషుల 10మీటర్ల ఎయిర్ రైఫిల్ ఈవెంట్‌లో నరేన్ ప్రణవ్ 229.5 పా యింట్లతో కాంస్యం ఖాతాలో వేసుకున్నాడు. ఇదే విభాగంలో జావోహిర్ (251.2), అచిల్లీయస్ (250.2) వరుసగా స్వర్ణ, రజత పతకాలు సొంతం చేసుకు న్నారు. మొత్తంగా టోర్నీలో భారత షూటర్లు మూడు స్వర్ణాలు సహా ఐదు రజతాలు, మూడు కాంస్యాలతో అగ్రస్థానంలో కొనసాగుతున్నది.



# హిట్స్ కోసం ఎదురుచూస్తున్న శ్రీలీల..



రవితేజ సరసన నటించిన 'ధమాకా' సినిమా బ్లాక్‌బస్టర్ కావడంతో శ్రీలీల కెరీర్ ఒక్కసారిగా టర్న్ అయింది. ఆ విజయంతో ఆమె టాలీవుడ్‌లో టాక్ ఆఫ్ ది ఇండస్ట్రీగా మారింది. వరుసగా అరడజను సినిమాలు ఆమె చేతిలో పడగా, కొన్నింటి ఫలితాలు నిరాశపరిచాయి. గత కొన్ని సంవత్సరాలుగా శ్రీలీల వరుస సినిమాలతో బిజీగా ఉన్నప్పటికీ, పెద్ద హిట్ మాత్రం ఆమెకు దక్కలేదు. 'పుష్ప 2'లో చేసిన ప్రత్యేక డాన్స్ నంబర్‌తో ఇతర భాషల ప్రేక్షకుల దృష్టిని ఆకర్షించిన ఆమెకు తమిళ, హిందీ ఇండస్ట్రీల్లో అవకాశాలు కూడా వచ్చాయి. తమిళంలో చేసిన 'పరాశక్తి' సినిమా బాక్సాఫీస్ వద్ద విఫలమైంది. దీంతో అక్కడ ఆమెకు ఆశించిన గుర్తింపు రాలేదు. ఇక హిందీలో అనురాగ్ బసు దర్శకత్వంలో చేస్తున్న సినిమా ఆలస్యం అవుతుండటం కూడా ఆందోళన కలిగిస్తోంది. ఆ ప్రాజెక్ట్ ఎప్పుడు పూర్తవుతుందో స్పష్టత లేకపోవడం గమనార్హం. ఇటీవల వచ్చిన 'ఉస్తాద్ భగత్ సింగ్'లో పవన్ కళ్యాణ్ సరసన నటించినా... సినిమాలో ఆమె పాత్రకు పెద్దగా గుర్తింపు రాలేదు. అదే సమయంలో గత ఏడాది వచ్చిన సినిమాలు కూడా కమర్షియల్‌గా పెద్ద విజయాలను అందుకోలేకపోయాయి. ప్రస్తుతం తెలుగులో పెద్దగా ప్రాజెక్టులు లేకపోవడంతో, శ్రీలీల తన భవిష్యత్తును బాలీవుడ్ సినిమాపైనే ఆధారపెట్టినట్టు కనిపిస్తోంది. ఇదిలా ఉండగా ధనుష్ హీరోగా తెరకెక్కుతున్న ఓ సినిమాలో ఆమెకు అవకాశం వచ్చిందనే వార్తలు వినిపిస్తున్నాయి. అయితే దీనిపై ఇంకా అధికారిక ప్రకటన లేదు. సినీ విశ్లేషకుల అభిప్రాయం ప్రకారం, ఈ సంవత్సరం శ్రీలీల కెరీర్‌కు అత్యంత కీలకం. కనీసం ఒకటి రెండు హిట్స్ సాధిస్తేనే ఆమె మళ్లీ టాప్ రేసులోకి రావచ్చని అంటున్నారు.




# నా వయస్సు మగాళ్లకే నా ప్రాధాన్యం..

## ప్రియాంకా చోప్రాలా కుర్రాళ్లను ఇష్టపడను : రాఖీ సావంత్ కామెంట్స్

బాలీవుడ్ ఫైర్ బ్రాండ్‌గా పేరున్న రాఖీ సావంత్ ఓ ఇంటర్వ్యూలో వివాదాస్పద వ్యాఖ్యలు చేసింది. ఇప్పటికే రెండు పెళ్లిళ్లు చేసుకుని, విడాకులు తీసుకున్న ఆమె.. మూడో పెళ్లి గురించి మాట్లాడుతూ బాలీవుడ్ స్టార్ హీరోయిన్ ప్రియాంకా చోప్రాపై సెటైర్లు వేసింది. ప్రియాంకా చోప్రా తనకంటే వయసులో చాలా చిన్నవాడైన నిక్ జోనాస్‌ను పెళ్లి చేసుకోవడాన్ని ఉద్దేశించి రాఖీ వ్యంగ్య వ్యాఖ్యలు చేసింది. నా వయస్సులో సగం వయస్సున్న కుర్రాళ్లను ఇష్టపడేందుకు తానేమీ ప్రియాంకా చోప్రాను కాదని రాఖీ సావత్ ఆమె వ్యక్తిగత జీవితం గురించి కామెంట్ చేసింది. ఆ వెంటనే ప్రియాంకా చోప్రా అందాన్ని పొగిడింది. ప్రియాంకా చోప్రా వయస్సు పెద్దగా కనిపించదని, ఆమె యువతిలా ఉంటుందని వ్యాఖ్యానించింది. చూడటానికి నిక్ జొనాస్ కంటే ప్రియాంకా చోప్రానే చిన్నదానిలా కనిపిస్తుందని పేర్కొన్నది. తన వెంట 16, 17, 18 ఏళ్ల వయస్సున్న కుర్రాళ్లు పడుతుంటారని, కానీ ఆ వయస్సు కుర్రాళ్లు తనకు నచ్చరని రాఖీ సావంత్ చెప్పింది. కుర్రాడిని బుట్టలో వేసుకొని పెళ్లి చేసుకోవడానికి నేనేమీ ప్రియాంకా చోప్రాని కాదని వ్యాఖ్యానించింది. తాను తన వయస్సు మగవాళ్లనే ఇష్టపడతానని చెప్పింది. కాగా రాఖీ సావంత్ కామెంట్స్ ఇప్పుడు దుమారం రేపుతున్నాయి. ప్రియాంక చోప్రా తన వ్యక్తిగత జీవితంలో సంతోషంగా ఉన్నప్పటికీ.. ఆమెను రాఖీ వివాదంలోకి లాగడంపై ఫ్యాన్స్ మండిపడుతున్నారు.

# యాక్షన్ మోడ్‌లో రౌడీ జనార్ధన



శ్రీకాకుళం నేపథ్యంతో కూడిన 80వ దశకపు పొలిటికల్ యాక్షన్ డ్రామా 'రౌడీ జనార్ధన'. అగ్ర కథానాయకుడు విజయ్ దేవరకొండ టైటిల్ రోల్ పోషిస్తున్న ఈ చిత్రంలో కీర్తిసురేశ్ కథానాయిక. రవికిరణ్ కోలా దర్శకుడు. దిల్‌రాజు నిర్మాత. ప్రస్తుతం ఈ సినిమా షూటింగ్ శరవేగంగా జరుగుతున్నది. ఇటీవల విడుదల చేసిన గ్లింప్స్‌లో విజయ్ దేవరకొండ మేకోవర్, ఆయన సంభాషణలు పలికిన తీరు, అభిమానుల్నీ, సినీ ప్రేమికులను విశేషంగా ఆకట్టుకున్నది. ఈ గ్లింప్స్ సినిమాపై అంచనాలను కూడా పెంచింది. దిల్‌రాజు ఎక్కడా కాంప్రమైజ్ కాకుండా ఈ చిత్రాన్ని నిర్మిస్తున్నారు. మే చివరివారం హైదరాబాద్ ఆర్‌ఎఫ్‌సీలో ఈ సినిమాకు సంబంధించిన కొత్త షెడ్యూల్ మొదలుకానున్నది. ఈ షెడ్యూల్‌లో భారీ యాక్షన్ సీక్వెన్స్‌తో పాటు ఓ పాటను కూడా చిత్రీకరిస్తారు. ఇదిలావుంటే.. ఫ్లాష్‌బ్యాక్ ఎపిసోడ్ ఈ సినిమాకు హైలైట్‌గా నిలుస్తుందని ఇన్‌సైడ్ టాక్. ఈ ఎపిసోడ్‌లో విజయ్ పూర్తి యాక్షన్ మోడ్‌లో కనిపిస్తారట. మునుపెన్నడూ లేనంతగా ఊరమాస్ పాత్రలో విజయ్ నటిస్తుండటంతో ఈ సినిమా అంచనాలు భారీగా ఏర్పడ్డాయి. షూటింగ్ పూర్తి చేసి, ఈ ఏడాది చివర్లో సినిమాను విడుదల చేయనున్నారు

# సమ్మర్ స్పెషల్ ఆఫర్..

## డెకాయిట్ సినిమా టికెట్ ధరలు భారీగా తగ్గింపు..



టాలీవుడ్ హీరో అడివి శేష్ హీరోగా వచ్చిన లేటెస్ట్ మూవీ డెకాయిట్. షానీల్ డియో తెరకెక్కించిన ఈ లవ్ అండ్ యాక్షన్ ఎంటర్‌టైనర్ లో మృణాళ్ ఠాకూర్ హీరోయిన్ గా నటించింది. బాలీవుడ్ డైరెక్టర్ కమ్ యాక్టర్ అనురాగ్ కశ్యప్ ఈ మూవీలో విలన్ గా నటించారు. ఏప్రిల్ 10న రిలీజైన ఈ మూవీ సూపర్ హిట్ గా నిలిచింది. ఇప్పటికే రూ. 50 కోట్లకు పైగా కలెక్షన్లు రాబట్టింది. అయితే తాజాగా డెకాయిట్ మూవీ టీమ్ గుడ్ న్యూస్ చెప్పింది. మూవీ లవర్స్ కు ఊరట కల్పించేలా తమ సినిమా టికెట్ ధరలు భారీగా తగ్గిస్తున్నట్లు ప్రకటించింది. ఈ విషయాన్ని అడివి శేష్ ట్విటర్‌లో షేర్ చేశారు. రెండు తెలుగు రాష్ట్రాల్లో డెకాయిట్ సినిమా టికెట్ ధరలు తగ్గించారు. ఏపీలోని సింగిల్ స్క్రీన్స్‌లో రూ.105, రూ.70గా ధరలు నిర్ణయించారు. తెలంగాణలోని సింగిల్ స్క్రీన్స్‌లో రూ.105, రూ.80, రూ.50గా ఖరారు చేశారు. టీజీలోని అన్ని మల్టీప్లెక్స్‌ల్లో మాత్రం రూ.150గా ఫిక్స్ చేశారు. తగ్గించిన ధరలు ఈనెల 24వ తేదీ నుంచి అందుబాటులోకి వస్తాయని శేష్ వెల్లడించారు. కాగా..గతంలో మేజర్ సినిమాకు కూడా ఇదే తరహాలో టికెట్ ధరలు తగ్గించారని ఈ సందర్భంగా గుర్తు చేశాడు డెకాయిట్ హీరో. అన్నపూర్ణ స్టూడియోస్, ఎస్ ఎస్ క్రియేషన్స్ సునీల్ నారంగ్ ప్రొడక్షన్ బ్యానర్లపై సుప్రియ యార్లగడ్డ, సునీల్ నారంగ్ సంయుక్తంగా డెకాయిట్ సినిమాను నిర్మించారు. ప్రకాశ్ రాజ్ ,సునీల్, అతుల్ కులకర్ణి, కామాక్షి భాస్కర్ల, జయన్ మేరీ ఖాన్, జరీనా వాహబ్ తదితరులు ఈ మూవీలో ప్రధాన పాత్రలు పోషించారు. భీమ్స్ సిసిరోలియో ఈ సినిమాకు స్వరాలందించారు. ఈ సినిమా తెలుగుతో పాటు హిందీ భాషల్లోనూ రిలీజైంది. మరి మీరు ఇంకా ఈ సినిమాను చూడాలేదా? అయితే లేటెందుకు మరీ ఇప్పుడే టికెట్లను బుక్ చేసుకోండి.



# 16 ఏళ్ల క్రితం ఇంట్లో నుంచి పారిపోయింది..

చిన్నప్పటి నుంచి అల్లరి అమ్మాయి. ఎంతో చలాకీగా ఉంటుంది. కానీ తల్లి చిన్నప్పుడే చనిపోవడం.. తండ్రి మద్యానికి బానిసయ్యాడు. దీంతో ఎన్నో కష్టాలు, సవాళ్లను ఎదుర్కొంది. ఇంట్లో నుంచి పారిపోయి అనాథాశ్రమంలో పెరిగింది. ఆ తర్వాత నెమ్మదిగా సినీరంగంలోకి అడుగు పెట్టి సినిమాల్లో చిన్న చిన్న అవకాశాలు అందుకుంది. ఇప్పుడు ఆమె గ్లామరస్ బ్యూటీ. టాలీవుడ్ హీరోయిన్ తేజస్వి మదివాడ బిగ్ బాస్ షోతో తన అనుబంధం గురించి మాట్లాడుతూ, తాను రెండు సార్లు షోలో పాల్గొన్నానని చెప్పారు. తన 25వ ఏట బిగ్ బాస్ వన్‌లోకి వెళ్లినప్పుడు తన ఇమేజ్ "బబ్లీ"గా ఉండేదని, రామ్ గోపాల్ వర్మ సినిమాలో కూడా నటించానని గుర్తు చేసుకున్నారు. ప్రస్తుతం తనను "బోల్డ్", "ఓపెన్ మైండెడ్" వ్యక్తిగా ప్రజలు గుర్తించడానికి కారణం తన సూటిగా, స్పష్టంగా మాట్లాడే స్వభావమేనని తేజస్వి వివరించారు. తన మాటలు కొన్నిసార్లు రూడ్‌గా అనిపించవచ్చు, కానీ అవి తన నిజాయితీని, సూటిదనాన్ని ప్రతిబింబిస్తాయని ఆమె స్పష్టం చేశారు. బంధాల విషయానికి వస్తే, అఖిల్, బిగ్ బాస్ సహపోటీదారులైన బిందు, శ్రవంతి, ఆర్యానాలతో ఇప్పుడు మునుపటి టచ్ లేదని తేజస్వి వెల్లడించారు. ఆరు నెలల పాటు ముంబైలో ఒక డిస్కవరీ షోలో పని చేశానని, ఆ తర్వాత బీబీ జోడీలో పాల్గొన్నానని తెలిపారు. నిరంతరం కలుస్తూ, పని చేస్తున్నప్పుడు బంధాలు బలంగా ఉంటాయని, అయితే జీవితంలో వేర్వేరు దిశలలో ప్రయాణించినప్పుడు ఆటోమేటిక్‌గా దూరం పెరుగుతుందని ఆమె వివరించారు.

Printed and Published, Editor & Owned by **MOTHE RAGHU THIRUPATHI REDDY**, Printed at Hamara Warangal Printers and Graphics, # 25-8-182, Babuji Nagar, Kazipet, Warangal, Telangana - 506003. Published at # 2-20-2/71/C, Ganesh Nagar, Uppal, Hydrebad, Medchal-Malkajgiri-500 039. **Cell: 9391 544 889. PRGI No: TGTEL/25/A0314**. email: **jayabherinews@gmail.com, www.jayabheridaily.com**